


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 238 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 5 జనవరి 2026 | వెల : 4/-




## అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం!

- కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి ప్రియాంక గాంధీ సారథ్యం
- అసోం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ సన్నద్ధం
- ప్రియాంక గాంధీ సారథ్యంలో అభ్యర్థుల ఎంపిక
- అసోం, బంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి కోసం కమిటీలు ఏర్పాటు



## 'ఒలింపిక్స్-2036' క్రీడల నిర్వహణకు సన్నద్ధమవుతున్నాం

- అండర్-17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చింది
- 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయి
- 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది
- ఏ విజయమైనా ఒక్కరితో సాధ్యం కాదనే విషయాన్ని ఈ వాలీబాల్ క్రీడ తెలియజేస్తుంది

# ఫిబ్రవరిలో పురపోరు

- మున్సిపాలిటీ ఎన్నికలకు జోరుగా ఏర్పాట్లు
- "పంచాయతీ'కి పల్లెల్లో ఓటు వేశారు
- ఇప్పుడు 'పట్టణా'ల్లోనూ ఓటు వేయిద్దాం'
- త్వరలోనే మున్సిపాలిటీ ఎన్నికల షెడ్యూల్
- స్థానిక సంస్థలకు ఎన్నికలు పూర్తి చేయాలి
- ఈ నెల 10న ఓటర్ల తుది జాబితా
- ఆందోళన కలిగిస్తున్న బోగస్ ఓటర్లు
- అప్పుడే కేంద్రం గ్రాంట్లు విడుదల చేసేందుకు సాధ్యమవుతుంది.
- 3న జడ్చర్లలో ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేయనున్న సీఎం
- ఆ తర్వాత జిల్లాల టూర్.. రెండేళ్లలో టచ్ చేయని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే యోచన

### సంక్రాంతికి ముందు లేదా తర్వాత షెడ్యూల్ ప్రకటన
### రాష్ట్ర ఎన్నికల సంఘానికి సర్కార్ గ్రీన్‌సిగ్నల్!





పురపాలికల ఎన్నికలు వచ్చే నెల రెండో వారంలో ఉంటాయనే ప్రచారం నేపథ్యంలో ప్రస్తుత ఓటర్ల జాబితాలో లేని వారిని గుర్తించి కొత్తగా ఓటర్లను నమోదు చేసేందుకు ఆశావహులు కసరత్తు చేస్తున్నారు. ఇతర ప్రాంతాలు, గ్రామాల్లో ఉన్న వారిని పట్టణాల్లోకి మార్చే పనిలో వారంతా నిమగ్నమయ్యారు. ఆధార్‌కార్డులు, వివరాలు సేకరించి మీసేవ కార్యాలయాలు, ఆన్‌లైన్ సెంటర్లలో నమోదు చేసుకుంటున్నారు. అయితే ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాల్సి ఉంది. దీనికి అదనంగా ఓటరు జాబితా వస్తోంది. దాని ఆధారంగానే ఓటు వేసేందుకు వీలు ఉండనుంది.

3



## రేవంత్‌ది కట్టుకథ.. కుట్రతో ప్రాజెక్ట్‌ల నిర్లక్ష్యం

- నల్లగొండ జిల్లాకు మరణశాసనం రాసింది కూడా కాంగ్రెస్ పార్టీనే
- 'అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పార్టీ.
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌కు లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు.
- కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద సీఎం రేవంత్ కక్ష గట్టారు
- పాలమూరుపై పగబట్టారు. కాంగ్రెస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటోంది

హైదరాబాద్

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుకథలు చెప్పారని ఆరోపించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అంటూ ఘాటు విమర్శలు చేశారు. నల్లగొండ జిల్లాకు మరణశాసనం రాసింది కూడా కాంగ్రెస్ పార్టీనే అంటూ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో కృష్ణా జలాలపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తోంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. 'అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పార్టీ. నల్లగొండ జిల్లాకు మరణశాసనం రాసింది కూడా కాంగ్రెస్ పార్టీనే. విభజనలో సెక్షన్-84 పెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారు. 11వ షెడ్యూల్‌లో మన ప్రాజెక్ట్‌లను ఎందుకు పెట్టలేదు?. కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకున్నారు. పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్ట్‌లను 11వ షెడ్యూల్‌లో పెట్టకపోగా విభజన చట్టంలో రక్షణ కల్పించామని సీఎం చెబుతున్నారు. - మిగతా3లో

### నల్లమల సాగర్‌పై సుప్రీంకోర్టులో 5న విచారణ..
# సీఎం కసరత్తు



- సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం
- రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలి
- అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలి
- నీటిపారుదలశాఖ అధికారుల అప్రమత్తం

హైదరాబాద్

పోలవరం - నల్లమలసాగర్ లింక్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ముంబయిలో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ - మిగతా3లో



## వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం

- ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు: భారత్

జవెనెజువెలాలో నెలకొన్న పరిణామాలపై స్పందించిన భారత్

- నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగ శాఖ వెల్లడి
- ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అన్ని పక్షాలను కోరుతున్నాం'

## 'అసెంబ్లీలో బీఆర్ఎస్ బాయ్‌కాట్ హరీశ్‌రావు నిర్ణయమా? బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా?



- హరీశ్‌రావులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్
- పాలమూరు-రంగారెడ్డి విషయంలో ప్రభుత్వం అడ్డగోలు అబద్ధాలు
- సూర్యాపేటలో తెలంగాణ జాగృతి నేతలతో కవిత సమావేశం
- కేసీఆర్‌ను అవమానిస్తే నేను రియాక్ట్ అయ్యా, మీరేందుకు కాలేదు
- "వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక్క మాట అన్నందుకు అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తారా?

హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి విషయంలో అసెంబ్లీలో ప్రభుత్వం అడ్డగోలు అబద్ధాలు చెప్పిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు, అప్పర్ భద్రకు జాతీయ హోదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కృష్ణానది నీళ్ల అంశంపై చర్చించాలన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన తెలంగాణ జాగృతి నేతల సమావేశంలో - మిగతా3లో

# అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం!

అసోం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతోంది. తాజాగా అభ్యర్థుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కమిటీకీ కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీని ఛైర్‌పర్సన్‌గా నియమించింది. ఈ ఏడాది ప్రథమార్ధంలో ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం రాత్రి ప్రకటించారు. అందులో భాగంగా అసోం, బంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి కోసం కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో కమిటీలో నలుగురు సభ్యులు చొప్పున ఉంటారని పేర్కొన్నారు. అందులో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అయిన ప్రియాంక గాంధీని అసోం కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నియమించినట్లు పేర్కొన్నారు.



### గెలుపే లక్ష్యంగా!

కాగా, ఈసారి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో పొత్తుపెట్టుకొని అసోంలో బీజేపీ నుంచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే చాలా పకడ్బందీగా స్క్రీనింగ్ కమిటీలో ప్రియాంక గాంధీతోపాటు, ఆమె సన్నిహితులైన లోక్ సభ ఎంపీలైన ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్ ఉలక, సిరివెళ్ల ప్రసాద్‌లను సభ్యులుగా నియమించింది. కేరళ స్క్రీనింగ్ కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నేత మధుసూదన్ మిస్త్రీని ఛైర్మన్‌గా నియమించారు. ఈ కమిటీలో రాజ్యసభ ఎంపీలు సయ్యద్ నసీర్ హుస్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత్ సభ్యులుగా ఉన్నారు. తమిళనాడు, పుదుచ్చేరి కమిటీలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉపముఖ్యమంత్రి టీఎస్ సింగ్ డియో ఛైర్మన్‌గా ఉన్నారు. ఇందులో యశోమతి ఠాకూర్, జి.సి. చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. బంగాల్ అసెంబ్లీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీకి బి.కె. హరిప్రసాద్ నేతృత్వం వహిస్తారు. ఆ కమిటీలో మహమ్మద్ జావేద్, మమతా దేవి, బి.పి.సింగ్‌లు సభ్యులుగా ఉన్నారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు/ ఇన్‌ఛార్జ్‌లు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నాయకులు, ఏఐసీసీ కార్యదర్శులు పదవి రీత్యా తమ తమ రాష్ట్రాల స్క్రీనింగ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు.

### త్వరలోనే ఎన్నికలు?

కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది నెలల్లో జరగనున్నాయి. అయితే 126 మంది సభ్యులున్న అసోం అసెంబ్లీకి ఈ ఏడాది మార్చి – ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

### చేతులు కలిపిన విపక్ష పార్టీలు

ప్రస్తుతం అసోంలో బీజేపీ అధికారంలో ఉంది. దాని నుంచి అధికారం చేజిక్కించుకోవడానికి, కాంగ్రెస్, సీపీఐ(ఎం), రైజోర్ దళ్, అసోం జాతీయ పరిషత్ (ఏజేపీ), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, జాతీయ దళ్–అసోం (జేడీఏ), కర్బీ ఆంగ్లాంగ్‌కు చెందిన ఆల్ పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ (ఏపీహెచ్‌ఎల్‌సీ) పార్టీలు చేతులు కలిపాయి. ఆ పార్టీలన్నీ కలిసి ఒకే వేదిక నుంచి అసోం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాయి.

అసోం అసెంబ్లీలో మొత్తం 126 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం బీజేపీకి 64 మంది సభ్యులు ఉండగా, దాని మిత్రపక్షాలపై ఏజీపీకి 9, యూపీపీఎల్‌కు 7, బీపీఎఫ్‌కు 3 సభ్యులు ఉన్నారు. ఇక, విపక్ష శిబిరంలో కాంగ్రెస్‌కు 26, ఏఐయూడీఎఫ్‌కు 15, సీపీఐ(ఎం)కు 1 ఎమ్మెల్యే ఉన్నారు. వీరితోపాటు ఒక స్వతంత్ర శాసన సభ్యుడు కూడా అసోం అసెంబ్లీలో ఉన్నాడు.

తమిళనాడులో ప్రస్తుతం స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే అధికారంలో ఉంది. అక్కడ పాగా వేయడానికి ఓ పక్క బీజేపీ గట్టి ప్రయత్నాలే చేస్తోంది. అయితే ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధినేత అయిన విజయ్ మాత్రం, కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే కాంగ్రెస్‌కు అది చాలా ప్లస్ పాయింట్ అయ్యే అవకాశం ఉంది.

కేరళలో పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది. అయితే ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో బీజేపీ కీలక స్థానాల్లో విజయం సాధించి, మంచి ఊపుమీద ఉంది. అందువల్ల కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఇప్పటి నుంచే రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సన్నద్ధం అవుతోంది.

ప్రస్తుతం పుదుచ్చేరిలో ఎన్.రంగస్వామికి చెందిన ఎన్ఆర్ కాంగ్రెస్, బీజేపీల సంకీర్ణ ప్రభుత్వం ఉంది. అయితే డీఎంకే, కాంగ్రెస్‌ల కూటమి ఇక్కడ చాలా బలమైన ప్రతిపక్షంగా ఉంది. అందుకే ఈసారి అధికారం చేజిక్కించుకోవాలని ముందు నుంచే వ్యూహాలు రచిస్తోంది.

బంగాల్‌లో ప్రస్తుతం మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. బీజేపీ ఇక్కడ చాలా బలంగా ప్రజల్లో దూసుకుపోతోంది. మరి కాంగ్రెస్ అక్కడ తన ప్రభావం చూపగలుగుతుందో, లేదో చూడాలి.

# వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం

వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత్ తెలిపింది. అమెరికా దాడులు, తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రతకు భారత్ తన మద్దతు కొనసాగిస్తుందని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. 'వెనిజువెలాలో ఇటీవల జరిగిన పరిణామాలు తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో మేం దగ్గరగా గమనిస్తున్నాం. వెనిజువెలా సంక్షోభంలో భాగమైన అన్ని పక్షాలు చర్చలు, దౌత్య మార్గాలను ఆశ్రయించాలి. వెనిజువెలా ప్రజల భద్రత, సంక్షేమానికి భారత్ మద్దతు ఇస్తోంది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అన్ని పక్షాలను కోరుతున్నాం' అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. కారకాస్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రవాస భారతీయులతో సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ పేర్కొంది. సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు రాయబార కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపింది.




### అనవసర ప్రయాణాలు వద్దు

భారతీయులకు విదేశాంగ శాఖ హెచ్చరిక జారీ చేసింది. వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, శనివారం కీలక సూచనలు జారీ చేసింది. వెనెజువెలాకు అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని భారతీయ పౌరులను కోరింది. అలాగే ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని సూచించింది. కారాకాస్‌లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులో ఉండాలి తెలిపింది

### మదురో వెంటనే విడుదల చేయాలి : చైనా

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను వెంటనే విడుదల చేయాలని అమెరికాను చైనా కోరింది. వెనెజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రక్రియను ఆపాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అమెరికాకు బీజింగ్ సూచించింది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలు, ప్రాథమిక నిబంధనలను, ఐరాస చార్టర్ సూత్రాల్ని స్పష్టంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. లాటిన్ అమెరికా, కరేబియన్ లలో శాంతి, భద్రతలకు ముప్పు కలిగించే అమెరికా ఆధిపత్య ప్రవర్తనను చైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని ప్రమాదకర ఉదాహరణగా అభివర్ణించిన ఐరాస సోమవారం భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది.

మదురోను బంధించిన అమెరికా ఇప్పటికే ఆయనను న్యూయార్క్‌ను తరలించింది. న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అధికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. తర్వాత మదురోను న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది.

మరోవైపు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీం కోర్టు ప్రకటించింది. ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్. ఆమె 1969లో వెనెజువెలా రాజధాని కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాల విధించిన వేళ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# గుర్మీత్ రామ్ రహీమ్‌కు మళ్లీ పెరోల్- 6 ఏళ్లలో 15వ సారి బయటకి!

అత్యాచారం, హత్య వంటి తీవ్రమైన నేరాల్లో దోషిగా తేలి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ మరోసారి జైలు నుంచి బయటకు వచ్చారు. తాజాగా ఆయనకు మరో 40 రోజుల పెరోల్ మంజూరు చేసింది హరియాణా ప్రభుత్వం. గడిచిన ఆరేళ్లలో (2020 నుంచి) ఆయనకు జైలు నుంచి తాత్కాలిక ఊరట లభించడం ఇది 15వ సారి కావడం గమనార్హం. అయితే రామ్ రహీమ్‌కు జైలు గేట్లు ఎప్పుడు కావాలంటే అప్పుడు తెరుచుకుంటున్నాయని సిక్కు నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



### 15వ సారి విడుదల, ఇదీ లెక్క

రోహ్‌తక్‌లోని సునారియా జైలులో శిక్ష అనుభవిస్తున్న రామ్ రహీమ్, తరచూ పెరోల్‌పై బయటకు వస్తున్నారు. ప్రస్తుతం 40 రోజుల పెరోల్ మంజూరైంది. గత ఏడాది ఆగస్టులో కూడా ఆయనకు 40 రోజుల పెరోల్ ఇచ్చారు. అంతకుముందు ఏప్రిల్‌లో 21 రోజుల బెయిల్‌పై బయటకు వచ్చారు. గత ఏడాది జనవరిలో 30 రోజుల పెరోల్ తీసుకున్నారు. ఇలా 2020 నుంచి ఇప్పటివరకు మొత్తం 15 సార్లు ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు.

### గతంలో ఎన్నికల టైమింగ్‌లోనే

ఇప్పుడు ఎన్నికలు లేనప్పటికీ, గతంలో ఆయన విడుదలైన సమయాలను పరిశీలిస్తే, అవి కచ్చితంగా ఎన్నికల కోసమేనన్న విమర్శలు ఉన్నాయి. గత ఏడాది (2025) ఫిబ్రవరి 5న దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలకు ముందు, జనవరిలో ఆయనకు 30 రోజుల పెరోల్ లభించింది. 2024 అక్టోబర్ 5న హరియాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దానికి సరిగ్గా నాలుగు రోజుల ముందు (అక్టోబర్ 1న) ఆయన 20 రోజుల పెరోల్‌పై బయటకు వచ్చారు. 2022 ఫిబ్రవరిలో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం రెండు వారాల ముందు కూడా ఆయనకు మూడు వారాల బెయిల్ లభించింది. ఇలా కీలకమైన ప్రతి ఎన్నికల సమయంలోనూ ఆయన బయట ఉంటూ ఓటు బ్యాంకును ప్రభావితం చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

### నేర చరిత్ర ఇదీ

గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ నేపథ్యం నేరమయమైంది. ఆయన జైలు శిక్ష అనుభవిస్తున్నది సాధారణ కేసుల్లో కాదు. తన ఆశ్రమంలోని ఇద్దరు మహిళా అనుచరులపై అత్యాచారం చేసిన కేసులో 2017లో కోర్టు ఆయనకు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అలాగే 16 ఏళ్ల క్రితం ఒక జర్నలిస్టును హత్య చేసిన కేసులో కూడా 2019లో ఆయన దోషిగా తేలారు. డేరా చీఫ్‌తో పాటు మరో ముగ్గురికి ఈ హత్య కేసులో శిక్ష పడింది.

### యూపీ ఆశ్రమంలోనే మకాం

జైలు నుంచి బయటకు వచ్చిన ప్రతిసారీ ఆయన తన ప్రధాన కేంద్రమైన హరియాణలోని సిర్సాకు వెళ్లడం మానేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బాగ్‌శ్రీపత్ జిల్లాలో ఉన్న డేరాకు చెందిన 'బర్నావా ఆశ్రమం'లో గడుపుతారు. గతంలో బయటకు వచ్చిన 13 సందర్భాల్లో ఆయన ఎక్కువ రోజులు అక్కడే ఉన్నారు. హరియాణ, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో డేరాకు భారీ సంఖ్యలో అనుచరులు ఉన్నారు. సిర్సా, ఫతేహాబాద్, కురుక్షేత్ర, కైథాల్, హిసార్ జిల్లాల్లో ఆయన ప్రభావం ఎక్కువ.

### చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు

హరియాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ వంటి సిక్కు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తీవ్రమైన నేరాలు చేసిన వ్యక్తికి ఇన్ని సార్లు పెరోల్ ఇవ్వడం చట్టాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడుతున్నాయి. ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే దోషులను కాపాడుతోందని విమర్శిస్తున్నాయి.

## 'ఒలింపిక్స్-2036' క్రీడల నిర్వహణకు సన్నద్ధమవుతున్నాం



'ఒలింపిక్స్–2036 క్రీడల నిర్వహణకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందని చెప్పారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని ప్రధాని గుర్తుచేశారు. అండర్–17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ క్రీడతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరితో సాధ్యం కాదనే విషయాన్ని ఈ వాలీబాల్ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామని చెప్పారు. కాగా జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యి మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు చెబుతున్నారు.

## మోదీజీ.. ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు చేయలేరు.. వెనెజువెలా ఘటనపై ఒవైసీ రియాక్షన్!



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన ఘటనపై ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వెనెజువెలాలో సైనిక చర్యలు చేపట్టి అక్కడి అధ్యక్షుడినే బంధించినప్పుడు.. మీరు పాకిస్థాన్‌కు వెళ్లి 26/11 ఉగ్రదాడికి పాల్పడిన మాస్టర్‌మైండ్స్‌ను పట్టుకురావచ్చు కదా అని ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు చేయలేరని ప్రశ్నించారు. మోదీజీ.. ముంబై దాడులకు కుట్రలు పన్నిన క్రూరులు.. అది మసూద్ అజర్ అయినా సరే.. లష్కరే తోయిబా ఉగ్రవాదులైనా సరే పాకిస్థాన్ నుంచి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక నియంత్రణతో కూడిన విధానాన్ని అనుసరిస్తుందని బీజేపీ ఎంపీ గులాం అలీ ఖటానా తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ఉగ్రవాదులనే లక్ష్యంగా చేసుకుంటాం తప్ప.. దేశాలను కాదని స్పష్టం చేశారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని.. మనం పొరుగు దేశాలు చిన్నవైనా, పెద్దవైనా వాటితో స్నేహపూర్వకంగానే ఉండటం మన బాధ్యత అని పేర్కొన్నారు. అందుకే ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావడం లేదని చెప్పారు. బిహార్ మంత్రి దిలీప్ జైస్వాల్ కూడా ఒవైసీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒవైసీ ఎప్పుడూ హెడ్‌లైన్లలో రావాలనే ఉద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇప్పుడు ఒవైసీ ట్రంప్‌నకు కూడా సలహాలు ఇస్తున్నారని.. ఆయన సలహాలను ట్రంప్ కూడా పరిగణనలోకి తీసుకుంటాడేమో అని సెటైర్లు వేశారు.

## రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం.. 200కు పైగా వాహనాలు దగ్ధం

**తిరువనంతపురం:** రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పార్కింగ్ స్థలంలో ఉన్న 200కు పైగా ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. మంటలు, దట్టమైన పొగలు చూసి రైల్వే అధికారులు, ప్రయాణికులు, సమీపంలోని నివాసితులు భయాందోళన చెందారు. ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. కేరళలోని త్రిస్సూర్ రైల్వే స్టేషన్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ఉదయం 6.30 గంటల సమయంలో ప్లాట్‌ఫామ్ నంబర్ 2 సమీపంలోని ద్విచక్ర వాహనాల పార్కింగ్ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ ఉండటంతో మంటలు మరింతగా ఎగసిపడ్డాయి. దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. దీంతో రైలు ప్రయాణికులు, అధికారులు, సమీపంలోని నివాసితులు ఈ మంటలు చూసి భయాందోళన చెందారు. కాగా, అగ్నిప్రమాదం గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక వాహనాలతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అర గంట పాటు శ్రమించి మంటలను ఆర్పివేశారు. రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో ఉన్న సుమారు 200కు పైగా ద్విచక్ర వాహనాలు కాలిపోయినట్లు గుర్తించారు. మరోవైపు ఈ అగ్ని ప్రమాదానికి కారణంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సంఘటన వల్ల రైలు సేవలు ప్రభావితం కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. కాగా, రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదం వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# ఫిబ్రవరిలో పురపోరు

**హైదరాబాద్:** మున్సిపల్ ఎన్నికల దిశలో అడుగులు వడివడిగా పడుతున్నాయి. ఈ నెలలోనే ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలని, ఫిబ్రవరిలో ఈ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్రాంతికి ముందు లేదంటే ఆ తర్వా త కచ్చితంగా షెడ్యూల్ ప్రకటించి ఆ వెనువెంటనే నోటిఫికేషన్ ఇవ్వడానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ నెల 11న లేదంటే 20న షెడ్యూల్ ప్రకటించే అవకాశా లున్నాయి. ఫిబ్రవరి రెండు లేదా మూడో వారంలోగా ఎన్నికల తతంగాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది.

**డబ్ల్యూఈఎఫ్ సమావేశాలకు సీఎం..**

జనవరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళుతున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాలు ఈనెల 19 నుంచి 23 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు 17 లేదా 18న సీఎం రేవంత్ బయలుదేరతారని తెలుస్తోంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో జరిగే సమావేశాల తర్వాత ఆయన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనను కూడా ముగించుకుని ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు వస్తారని, 3న జడ్చర్లకు వెళ్తారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. ఫిబ్రవరి 3న జడ్చర్లలో ఆయన ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత పలు జిల్లాల్లో పర్యటిస్తారు. గత రెండేళ్లలో ఆయన ఎక్కడెక్కడ పర్యటించారన్న దానిపై సీఎంవో వర్గాలు కసరత్తు చేస్తున్నాయి. ఈ దఫా జిల్లాల పర్యటనలో గతంలో వెళ్లని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని, ఈ మేర కు షెడ్యూల్ తయారవుతోందని సమాచారం.

**స్థానిక ఎన్నికలు పూర్తి చేస్తేనే..**

15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు రావాలంటే.. స్థానిక సంస్థలకు ఎన్నికలు పూర్తి చేయాలి. అప్పుడే కేంద్రం గ్రాంట్లు విడుదల చేసేందుకు సాధ్యమవుతుంది. దాదాపు రూ.500 కోట్ల ని ధులు రాకుండా ఆగిపోయిన నేపథ్యంలో ము న్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ఫిబ్రవరి 10వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత ఈ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించనున్నట్లు తెలిసింది. అనంతరం 300 వార్డులను ఈ మూడు కార్పొరేషన్లకు సర్దుబాటు చేసిన అనంతరం ఓటర్ల జాబితాను ప్రకటించి...ఎన్నికలు వచ్చే మే లేదా జూన్‌లో నిర్వహించే అవ కాశం ఉన్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

**ఆందోళన కలిగిస్తున్న బోగస్ ఓటర్లు**

రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలకు జోరుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ త్వరలోనే పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను రిలీజ్ చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా నగర, పురపాలికల ఎన్నికల్లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా తయారు చేసి విడుదల చేశారు. ఈ నెల 10న తుది జాబితా ప్రకటించనున్నారు. కరీంనగర్ నగరపాలక పరిధిలో 3,40,775 మంది ఓటర్లు ఉన్నారు. అభ్యంతరాలను పరిశీలించేందుకు, డివిజన్ల పరిధిలో మార్పులు, చేర్పులు చేసేందుకు చర్యలు చేపట్టే వీలు ఉంది. ఇప్పటికే బోగస్ ఓటర్లు ఉన్నట్లు, ఇతర ప్రాంతాల ఓటర్లు ఉండటంతో ఆశావహులు, మాజీ పాలకవర్గ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త ఓటర్ల నమోదు**

పురపాలికల ఎన్నికలు వచ్చే నెల రెండో వారంలో ఉంటాయనే ప్రచారం నేపథ్యంలో ప్రస్తుత ఓటర్ల జాబితాలో లేని వారిని గుర్తించి కొత్తగా ఓటర్లను నమోదు చేసేందుకు ఆశావహులు కసరత్తు చేస్తున్నారు. ఇతర ప్రాంతాలు, గ్రామాల్లో ఉన్న వారిని పట్టణాల్లోకి మార్చే పనిలో వారంతా నిమగ్నమ య్యారు. ఆధార్‌కార్డులు, వివరాలు సేకరించి మీసేవ కార్యాల యాలు, ఆన్‌లైన్ సెంటర్లలో నమోదు చేసుకుంటున్నారు. అయితే ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాల్సి ఉంది. దీనికి అదనంగా ఓటరు జాబితా వస్తోంది. దాని ఆధారంగానే ఓటు వేసేందుకు వీలు ఉండనుంది.

గ్రామీణ ప్రాంతాల్లో, సొంతూరులో ఉన్న వారికి సంబంధించి పట్టణాల్లోనూ రెండు చోట్ల ఓటరుగా ఉన్నారు. ఉద్యోగాలరీత్యా, పిల్లల చదువులు, వ్యాపారాలు చేసుకునే వారికి సొంతంగా ఇళ్లు, అద్దె ఇళ్లలో ఉంటున్నారు. వీరంతా పంచాయతీ ఎన్నికల్లో అక్కడ ఓటు వేస్తున్నారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఇక్కడా ఓటు వేయనున్నారు.

**ఉదాహరణలు :**

కరీంనగర్‌లోని ఒక ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉంటున్న ఆంజనేయులు ఇటీవల తిమ్మాపూర్ మండలంలోని ఒక గ్రామంలో తనతోపాటు కుటుంబ సభ్యులతో కలిసి పంచాయతీ ఎన్నికల్లో ఓటువేసి తిరిగి వచ్చారు. అది సొంతూరు కావడంతో అక్కడ ఓటు హక్కు ఉంది.

పట్టణాల్లో పుర, నగరపాలిక ఎన్నికలు వస్తుండటంతో పల్లెలో ఓటు హక్కు ఉన్న వారందరి వివరాలు సేకరించి ఓటు మార్చుకునేందుకు ఇక్కడి ఆశావహులు ప్రయత్నాలను ప్రారంభించారు. ఇలాంటి వారందరినీ కొత్తగా ఓటర్ల జాబితాలోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారు.

**త్వరలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ సిద్ధమైన విషయం తెలిసిందే. ఈనెల 11 లేదా 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభించింది. గడువు ముగిసిన 117 మున్సిపాలిటీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈనెల 10న తుది జాబితా వెలువరిస్తుంది. దీంతో ఈనెల 11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యేందుకు అవకాశం ఉంది. ఒకవేళ సంక్రాంతి పండగ, సెలవుల కారణంగా కుదరకపోతే 20న విడుదల చేస్తారు. ఇందుకు అనుగుణంగా, మిగతా ప్రక్రియ సజావుగా సాగేలా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ఇప్పటికే సిద్ధమైంది. రాష్ట్రంలో ఇప్పటికే 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు జనవరితోనే పాలన గడువు ముగిసిపోయింది. అప్పటి నుంచి అవి ప్రత్యేక అధికారుల పాలనలోనే నడుస్తున్నాయి. ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని 2 మున్సిపాలిటీల పాలక వర్గాలకు ఏప్రిల్ వరకు గడువు ఉండటంతో మినహాయింపు ఇవ్వవచ్చనేది సమాచారం. జీహెచ్ఎంసీకి వచ్చే ఫిబ్రవరి, మిగిలిన వాటికి మే నెల వరకు గడువు అనేది ఉంది.

# పోలీసులకు ఐ బొమ్మ రవి చుక్కలు


**హైదరాబాద్ :** తప్పు చేసి అడ్డంగా దొరికినా.. బొంకి బయటకు రావొచ్చనే ప్లాన్ వేశాడో, లేక ఆధారాలు లేకుండా వీళ్లేం చేస్తారని ఫిక్స్ అయ్యాడో.. మొత్తానికి ఐబొమ్మ రవి తాజాగా మాట్లాడుతున్న తీరు, బాడీ లాంగ్వేజ్ చూస్తున్న వాళ్లంతా షాక్ అవుతున్నారు. తప్పు చేసి పశ్చాత్తాపం కనిపిస్తుందని అంతా అనుకుంటే , తప్పే చేయకుండా మీ ఓవర్ యాక్షన్ ఏంటన్నట్లుగా మీడియా ప్రశ్నలకు రివర్స్‌లో సమాధానాలిస్తున్నాడు ఐబొమ్మ కేసులో పోలీసు విచారణ ఎదుర్కొంటున్న నిందితుడు రవి.విచారణలో భాగంగా పోలీసులు ఏ ప్రశ్నలు అడిగినా తడుముకోకుండా సమాధానం చెబుతున్న ఐబొమ్మ రవి, అడిగిన ప్రశ్నలు మళ్లీ అడిగితే మాత్రం కళ్లు ఉరిమి చూస్తున్నాడట. పైరసీ గుట్టు బయటపడ్డాక , సినీ ప్రముఖులను సైతం ఈ కేసులో ఇరికించడానికి విశ్వప్రయత్నాలు చేసినట్లుగా తెలుస్తోంది. సైబర్ క్రైమ్ డీసీపి ఆధ్వర్యంలో 12రోజులపాటు నిందితుడు రవిని విచారించిన పోలీసులు , రవి ఇచ్చే సమాధానాలకు షాకవ్వాల్సి వస్తోందట. మాటలు మార్చి మార్చి మాట్లాడుతూ, చివరకు పరిచయం ఉన్న స్నేహితులు, బంధువులను సైతం మీరెవరు , ఇప్పుడే చూస్తున్నా అంటూ వింత సమాధానాలతో నట విశ్వరూపం చూపిస్తున్నాడట.ఐబొమ్మ వెబ్ సైట్ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించిన రవి, వెబ్ సైట్స్ పోటీ విపరీతంగా పెరగడంతో , వాటి నుండి తట్టుకునేందుకు పట్టుకోండి చూద్దామంటూ ఫేక్ పోస్టర్ ను క్రియేట్ చేసి, పోలీసులకు సవాలు విరిసినట్లుగా తెలుస్తోంది. సినీ రంగానికి



చెందిన కొందరు ప్రముఖులు, బయటి వ్యక్తులతో కలిసి ఇదంతా చేస్తున్నారని నమ్మించే ప్రయత్నం చేసినట్లుగా విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. వీ ఆర్ ఇన్ఫో టెక్ పేరుతో ఐబొమ్మ, బప్పం టీవీలను వెబ్ సైట్ లను రిజిస్టర్ చేసినట్లు గుర్తించిన పోలీసులు ,ఇప్పటికే ఆయా కంపెనీలకు మెయిల్ పంపి అదనపు సమాచారం సేకరిస్తున్నారు. తాను పైరసీ సినిమాలు వెబ్ సైట్ లో పెట్టలేదని, కేవలం ఆయా డొమైన్లకు సర్వీసు మాత్రమే ఇచ్చానంటూ తాజాగా కొత్త రాగం అందుకున్నాడుఐబొమ్మ రవి విచారణలో వ్యవహరిస్తున్న తీరుతో పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నాడు. తనతో కలిసి రూమ్ లో ఉన్న స్నేహితులను సైతం గుర్తించడంలో వీర లెవిల్ లో నటిస్తున్నాడు. రవి స్నేహితులైన అంజయ్య, ప్రహ్లాద్, కాళీ ప్రసాద్ కు మాయమాటలు చెప్పి ,వారి వద్ద ఆధార్ ,పాన్ కార్డులను తీసుకుని ,వాటిని మార్చి నకిలీ పత్రాలు సంపాదించడం, ఫోర్జరీ సంతకాలు చేయడం చేసేవాడు. ఇలా తన పేరు క్రైమ్ సీన్ లో లేకుండా చేసేందుకు అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కాడు. ప్రాణ స్నేహితుడైన ప్రహ్లాద్ ను పోలీసులు చూపిస్తే , ఇదే మొదటి సారి చూస్తున్నా, అతనెవరో నాకు తెలియదంటూ బుకాయిస్తున్నాడు. అంతేకాదు ఏకంగా పోలీసులకు సైతం తాను నేరం చేశాననే రుజువుందా, నడిపింది ఐబొమ్మ అనే ఆధారాలు ఉంటే చూపండి అంటూ అడ్డదిడ్డంగా వాదిస్తున్నాడట.

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే



ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి.రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్స రంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెం బర్ నెలను 'పేలవమైన పనితీరు' ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1 లక్ష మాత్రమే నమోదయ్యాయి. దీనికి భిన్నంగా జూలై 2024లో 2 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. జూలై 2025లో అవి 1.65 లక్షలకు తగ్గిపోయాయి.అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. ప్రస్తుతం కొనుగోలుదారులు ఎక్కువగా బ్యాంకు రుణాల పై ఆధారపడుతున్నారు. ఎక్కువ లోన్ పొందడం కోసం ఆస్తి విలువను ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మరో కారణం ఏంటంటే.. హైదరాబాద్ , దాని చుట్టుపక్కల జిల్లాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల.. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ విలువకే రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో గత ఏడాది కంటే 20 శాతం అదనపు ఆదాయం వచ్చినా అది పెద్ద విజయమేనని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## నల్లమల సాగర్‌పై సుప్రీంకోర్టులో 5న విచారణ.. సీఎం రేవంత్ కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. ఈ అంశాల్లో కేంద్ర జలసంఘం, కేంద్ర జలశక్తిశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ప్రస్తావించింది.

## రేవంత్‌ది కట్టుకథ.. కుట్రతో ప్రాజెక్ట్‌ల నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌కు లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. కుట్రపూరితంగా ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద సీఎం రేవంత్ కక్ష గట్టారు.. పాలమూరుపై పగబట్టారు. కాంగ్రెస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటోంది. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు. రేవంత్ ప్రభుత్వం తెలంగాణకు ద్రోహం చేస్తోంది. కుట్రపూరితంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. 2004-14 వరకు కాంగ్రెస్ పాలనలో 6.64 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారు. గడిచిన తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 48.74 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది. పాలమూరు ఎత్తిపోతలు, డిండి ప్రాజెక్ట్‌లను కొనసాగిస్తామని కేసీఆర్ స్పష్టంగా చెప్పారు.

**చంద్రబాబు ముఖం మీదే కేసీఆర్ చెప్పారు..**

టెలిమెట్రీ పెట్టాలని కేసీఆర్ ఎప్పుడో ఒప్పించారు. 2016లోనే టెలిమెట్రీ ఏర్పాటు చేశారు. సొంత ప్రాంతానికే రేవంత్ అన్యాయం చేస్తున్నారు. శాసన సభను రేవంత్ తప్పుదోవ పట్టించారు. తనకు అనుకూలంగా ఉన్న పేజీలను చదివారు. సభలో అసలైన పేజీలను రేవంత్ చదవకుండా వదిలేశారు. ఫస్ట్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లోనే ట్రిబ్యునల్ ఏర్పాటుపై ప్రశ్నించాం. రాష్ట్రం ఏర్పడిన 42 రోజుల్లోనే నీటి హక్కులపై కేంద్రాన్ని నిలదీశాం. కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్రమే ముఖ్యం. పోతిరెడ్డిపాడు అక్రమ ప్రాజెక్ట్ అని ఆనాడే కేసీఆర్ చెప్పారు. చంద్రబాబు ముఖం మీదే బల్లగుద్దినట్టు కేసీఆర్ మాట్లాడారు. ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు చెప్పారు. తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్. రేవంత్ రెండేళ్లలోనే కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పచెబుదామంటారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు రేవంత్, చంద్రబాబు లోపాయికారి ఒప్పందం కుదిరింది అని విమర్శించారు.

**60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వల్లే నీటి సమస్యలు..**

అసెంబ్లీలో అబద్ధాలు ఆడినందుకు రాజీనామా చేయాలి. కాంగ్రెస్ మాత్రం ఒక్క ప్రాజెక్ట్ డీపీఆర్ కూడా కేంద్రానికి పంపించలేదు. మీ పాలనలో మూడు డీపీఆర్‌లు వెనక్కి వచ్చాయి. అరెంజ్‌మెంట్, అగ్రిమెంట్‌కు తేడా తెలియకుండా విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కేంద్రానికి 11 ప్రాజెక్ట్‌ల డీపీఆర్‌లను పంపించాం. ఏడు ప్రాజెక్ట్‌లకు అనుమతి తీసుకొచ్చాం. తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేశారంటే ఎవరైనా నమ్ముతారా?. రేవంత్ అబద్దాలను చేసి నిజమే ఉరేసుకుంటుందేమో. బీఆర్ఎస్ హయంలోనే అత్యధికంగా కృష్ణా నీళ్ల వినియోగం జరిగింది. ప్రాజెక్ట్‌ల నిర్మాణాన్ని కేసీఆర్ పరుగులు పెట్టించారు. తెలంగాణకు బీఆర్ఎస్ మరణశాసనం రాసిందని చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. గత పదేళ్లు నీటి హక్కుల కోసం కేంద్రంపై కేసీఆర్ పోరాడారు. 2023లోనే 66:34 లేకుండానే అగ్రిమెంట్ చేశాం. కృష్ణా జలాల్లో 50:50 నీటి వాటాల కోసం కేంద్రానికి 28 లేఖలు రాశాం. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వల్లే నీటి సమస్యలు వచ్చాయి అని చెప్పుకొచ్చారు.

**రేవంత్‌వి బలుపు మాటలు: కేటీఆర్**

అంతకముందు కేటీఆర్ మాట్లాడుతూ..'నదీ జలాల మీద కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రోహానికి పాల్పడుతోంది. అధికార మదంతో విర్రవీగుతూ, బలుపు మాటలతో రేవంత్ రెడ్డి విర్రవీగుతున్నాడు. ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని ఉరితీయాలి. రేవంత్‌కి ఒక్క భాషలో తిట్లు వస్తే మాకు నాలుగైదు భాషల్లో తిట్టడానికి వచ్చు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప తెలంగాణకు ఏం కావాలో.. రేవంత్‌కు తెలియదు. రేవంత్ మాటలతో కేసీఆర్ స్థాయి తగ్గదు. కేసీఆర్ గురించి 'వినాశకాలే విపరీత బుద్ధి' అన్నట్టుగా రెచ్చిపోయి మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ పార్టీని ఉరి వేయాలి?. అసలు ఈ ముఖ్యమంత్రి గారికి బేసిన్లు తెలియదు.. బేసిన్ అంతకంటే తెలియదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉంది అని అడిగే రేవంత్ రెడ్డి ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నాడు అంటూ సెటైర్లు వేశారు.

## 'అసెంబ్లీలో బీఆర్ఎస్ బాయ్‌కాట్ హరీశ్‌రావు నిర్ణయమా? బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా?'

-మొదటిపేజీ తరువాయి

కవిత మాట్లాడారు.

'అసెంబ్లీలో బీఆర్ఎస్ బాయ్‌కాట్ హరీశ్‌రావు నిర్ణయమా? బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా?' పాలమూరు-రంగారెడ్డి, నారాయణ్‌పేట్-కొడంగల్‌కు 77.5 టీఎంసీలు కేటాయిస్తే, 40 టీఎంసీలకే ఎందుకు అంగీకరించారని కవిత ప్రశ్నించారు. పాలమూరు ప్రజలకు రేవంత్‌రెడ్డి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. హరీశ్‌రావును తిడితే సభను వాయిదా వేసుకొని వెళ్లిపోవటం బీఆర్ఎస్ డ్రామా అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ బాయ్ కాట్ హరీశ్‌రావు నిర్ణయమా? బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా అని గట్టిగా ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ నిర్ణయమైతే చరిత్రలో క్షమించరాని తప్పు చేసినట్లేనని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వదిలి బయట సభలు పెట్టి ప్రజలకు ఏమి వివరిస్తారని విమర్శించారు. తెలంగాణకు 3 శాతం నీళ్ల వాటా తగ్గించే ఒప్పందంపై హరీశ్ రావు సంతకం చేశారా? లేదా అని అడిగారు.

**కేసీఆర్‌ను అవమానిస్తే నేను రియాక్ట్ అయ్యా, మీరేందుకు కాలేదు**

అలాగే జూరాల నుంచి శ్రీశైలంకు ఇన్ టేక్ పాయింట్‌ను ఎందుకు మార్చారో సమాధానం చెప్పాలని కల్వకుంట్ల కవిత కోరారు. కేసీఆర్‌ను టెర్రరిస్ట్‌తో పోల్చితే నేనే రియాక్ట్ అయ్యాను, బీఆర్ఎస్ నుంచి ఎవరూ ఎందుకు స్పందించలేదన్నారు. సూర్యా పేటలో జగదీశ్‌రెడ్డి అనుచరులు ఆలయాలను, చెరువులను కూడా వదలలేదని ఆరోపించారు. అడ్డగోలుగా అవినీతి చేసిన వారిపై నేను మాట్లాడుతూనే ఉంటానని హెచ్చరించారు.

**"వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక్క మాట అన్నందుకు అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తారా?**

ఆ అంశంపై వాకౌట్ చేస్తే తరువాత సభకు రావచ్చు కదా మిగతా బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా? సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీశ్ రావుదేనా? బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ ఓ గుంపును తయారు చేస్తున్నారు. బాయ్‌కాట్ నిర్ణయం అధిష్ఠానానిదే అయితే అది మంచిది కాదు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదు. కృష్ణా పంపకాల్లో హక్కులు తగ్గించి హరీశ్ సంతకం ఎందుకు పెట్టారో చెప్పి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేయాల్సింది. హరీశ్ ధన దాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి మార్పు చేశారు. హరీశ్ నిర్ణయాలతో సాగు నీటి ప్రాజెక్టులకు తీవ్రం నష్టం జరిగింది." - కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

**ఆల్మట్టి ఎత్తు తగ్గించాలి**

'కేసీఆర్ తప్పులు చేశారనే వాదన తప్ప కృష్ణానది నీటి వాటాపై చర్చ లేదు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారు. కృష్ణాపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్ణాటకతో పేచీ ఉంటే రెండు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు పరిష్కరించడం లేదు? గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్టు జాతీయ హోదాను తొలగించాలని, ఆల్మట్టి ఎత్తు తగ్గించాలని తీర్మానం చేయాలి.' అని కవిత వ్యాఖ్యానించారు. ఇప్పటికే కవిత బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని అన్నారని తెలిసిందే. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దని చెప్పారు. బీఆర్ఎస్ బబుల్ షూటర్లకే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదులు ఇచ్చారని విమర్శించిన సంగతి విదితమే.

## సంపాదకీయం

# కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచింది అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు.అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి? అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోకపోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే.అమెరికాలో పై చదువుల కోసం వెళ్లే వారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా? 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చుకోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు? కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్ళు ఉన్నారా? ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు.అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనినంచాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది.ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారఇప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా? అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా? భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా? అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్టమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం.కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మె?స్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు.ఈ క్రమంలో హెచ్?1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ.లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు. ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్?1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్‌గా వర్గీకరించింది.ఎంట్రీ?లెవల్ వర్కర్లు ? ర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం ? రెండుసార్లు ఎంపిక అవకాశం (31% ఛాన్స్).అధిక నైపుణ్యం ? మూడుసార్లు ప్రవేశం (46% అవకాశం).అత్యధిక వేతనం ? నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు ( (61% ఎంపిక ఛాన్స్).హెచ్?1బీ/హెచ్?4 అపాయింట్‌మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసలను అరికట్టి, సరిహద్దులు, పౌరుల భద్రతకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

# ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ



ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ.. ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీన్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విద్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీన్ హాలే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయి?సను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎ?సఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయి?సను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరోపలో 1873 అనంతరం లిపి విస్తరించింది

# ఆరావళి కొండలపై అనకొండల చూపు

సహజ వనరులనేవి దేశ సంపదకు, అభివృద్ధికి నిలయంగా ఉంటాయి. వాటిని ప్రజల అవసరాల మేరకే ఉపయోగించాలి. మోడీ నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం మాత్రం దేశ సహజ వనరులైన అడవులను, ఖనిజాలను, గనులను, నదులను చివరికి కొండలను కూడా దేశవిదేశీ బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నది. అందులో భాగమే ఆరావళి కొండల్లో మైనింగ్ తవ్వకాలు. ఈ తవ్వకాలకు వ్యతిరేకంగా గిరిజనులు, గిరిజనేతరులు, పర్యావరణ వేత్తలు సుదీర్ఘ కాలం నుంచి ఆందోళనలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు ఆరావళి కొండలకు ఇచ్చిన నిర్వచనానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళన చేపట్టారు. ఆరావళి పశ్చిమ భారతదేశం లోని ఒక పర్వతశ్రేణి. ఇది గుజరాత్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ మీదుగా ఈశాన్యంగా 8 వందల కిలోమీటర్ల మీద విస్తరించి ఉంది. ఇది గొప్ప భౌగోళిక చరిత్రకలిగి ప్రపంచంలోని పురాతన పర్వతశ్రేణుల్లో ఒకటి. వృక్షజాలం, జంతుజాలం, ముఖ్యమైన పర్యావరణ ప్రాంతంగా ఉంది. పాలరాయి, గ్రానైట్, మైకా, రాగి, జింక్, సీసం వంటి ఖనిజాలతో ఆరావళి నిండి ఉంది. ఈ పర్వతాలు పొరుగు ప్రాంతాలకు మంచినీరు అందిస్తాయి. వివిధ కొండలు, కోటలు, దేవాలయాలు, చారిత్రక నిర్మాణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఈ పర్వతాలు థార్ ఎడారిలోని ఇసుక తుఫాన్లను అడ్డుకుంటాయి. అక్రమ మైనింగ్: గత నాలుగు దశాబ్దాలుగా ఆరావళి కొండల్లో అక్రమ మైనింగ్‌తో పాటు అటవీ నిర్మూలన పెద్ద ఎత్తున జరుగుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా కంపెనీలకు అనుమతులు మంజూరు చేస్తున్నాయి. గతంలో అడవి గురించి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకమైన నిర్వచనం ఉండటం వల్ల కొన్ని రాష్ట్రాలు మైనింగ్‌ని నిషేధిస్తే, కొన్ని రాష్ట్రాలు అనుమతించాయి. ఈ పరిస్థితి మైనింగ్ మాఫియాకు అనుకూలంగా మారింది. గురుగ్రా, ఫరీదాబాద్, నుహ్, మహేంద్ర గడ్ వంటి నగరాల మాస్టర్ ప్లాన్ కింద వాటిని ఆరావళి పరిధి నుంచి మినహాయించడానికి హర్యానా శాసనసభ 27-2-2019న భూసంరక్షణ చట్టాన్ని సవరించింది. దీనివల్ల ఆరావళి కొండల్లో దాదాపు 25 వేల హెక్టార్ల అటవీ ప్రాంతాలు మైనింగ్ కార్యకలాపాలకు వీలు కల్పించింది. అప్పటికే జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను కూడా చట్టబద్ధం చేసింది. టీవల మోడీ ప్రభుత్వం భూమట్టానికి 100 మీటర్ల లోపు కూడా ఆరావళి పర్వత శ్రేణులను మైనింగ్ లీజుకు ఇచ్చేందుకు నిబంధనలను సడలించింది. 1,47,000 చదరపు కిలోమీటర్లు ఉన్న ఆరావళి శ్రేణుల్లో కేవలం 2% మాత్రమే తవ్వకాలు జరుగుతాయని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేద్ర యాదవ్ చెబుతూ, మైనింగ్ తవ్వకాలను సమర్థించుకున్నాడు. దీనిపై పర్యావరణవేత్తలు సుప్రీం కోర్టుకు వెళ్లగా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ, వంద మీటర్ల ఎత్తు లోపు ఉన్న కొండలను, కొండలుగా పరిగణించలేమని అక్కడ మైనింగ్ చేసుకోవచ్చని, మిగతా ప్రాంతంలో మైనింగ్ ని నిషేధించాలని నవంబర్ 2025న తీర్పు ఇచ్చింది. ఆరావళి పర్వత శ్రేణులపై కేంద్ర ప్రభుత్వ, సుప్రీం కోర్టుల నిర్వచనంపై దేశవ్యాప్తంగా ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు చేశారు. రాజస్థాన్‌లో జరిగిన వ్యతిరేక ఆందోళనలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అనేక మంది మేధావులు, పర్యావరణ వేత్తలు తప్పుపట్టారు. సుప్రీం కోర్టు తీర్పులు విచిత్రంగా ఉన్నాయి. ఒకసారి ఇచ్చిన తీర్పుకి భిన్నంగా, అదే అంశం మరో తీర్పు ఇవ్వడమే విచిత్రం. 2018లో చట్ట విరుద్ధమైన మైనింగ్‌ను ఆపాలని, అక్రమ మైనింగ్‌పై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించింది. మైనింగ్ ప్రాంతాలను సరిగా గుర్తించాలని, ఆరావళి ప్రాంతంలోని ప్రతి చిన్నరాయి, గుట్ట పర్వతం కిందకే వస్తుందని పేర్కొంది. అక్రమ మైనింగ్ వల్ల రాజస్థాన్, హర్యానాలో 31 కొండలు మాయమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. 2025 మేలో కూడా మైనింగ్‌ని నిషేధించాలని చెప్పింది. అందుకు విరుద్ధంగా నవంబర్ 2025లో తీర్పు ఇచ్చింది. ఇలా పరస్పర విరుద్ధమైన తీర్పులు సుప్రీం కోర్టు నుండి వచ్చాయి. ప్రజా ఉద్యమ నేపథ్యంలో 2025 నవంబర్ లో తాను ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకున్నట్లు తిరిగి సుప్రీం కోర్టు ప్రకటించి మైనింగ్ నిషేధించాలని పేర్కొంది. నెలలోనే రెండు విరుద్ధమైన తీర్పులు సుప్రీం కోర్టు నుంచి వెలువడ్డాయి. ఆరావళిలో మైనింగ్ చేస్తున్న ముఖ్యమైన కంపెనీలు అరవాలి గ్రూప్, ఫ్యాబ్ స్టోన్, హిందూస్థాన్ జింక్, వేదాంత సంస్థలు కాకుండా ఇంకా అనేక పెద్ద, చిన్న కంపెనీలు ఉన్నాయి. అక్రమ మైనింగ్ ఫలితంగా పర్వతాల, అటవీ నిర్మూలనతో పాటు పర్యావరణానికి తీవ్రనష్టం జరుగుతుంది. చిన్న కొండలకు రక్షణ ఉండదు. గిరిజనుల మనుగడ ప్రశ్నార్ధకం అవుతుంది. థార్ ఎడారి ఇసుక తుఫాన్లకు ప్రజలు గురవుతారు. ప్రజాఉద్యమం మూలంగా మోడీ ప్రభుత్వం మైనింగ్‌ని నిషేధించామని చెప్పినా, సుప్రీం కోర్టు తన తీర్పు ను ఉపసంహరించుకున్నా ఆరావళి పర్వతాలకు ప్రమాదం పొంచే ఉంది. బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాలే ముఖ్యమని భావించే మోడీ ప్రభుత్వం మైనింగ్ తవ్వకాలను ఆపుతుందని ఆశించలేం. సుదీర్ఘ ప్రజాఉద్యమమే మైనింగ్ తవ్వకాలను ఆపగలదు.

# అశాంతి రగిల్చే 'శాంతి' చట్టం!

ఇటీవల అమల్లోకి వచ్చిన "సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా చట్టం, 2025"పై పౌర సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ చట్టం న్యూక్లియర్ పరిశ్రమలో అసురక్షిత పద్ధతులను ప్రోత్సహిస్తుంది, దీని వల్ల భారతపౌరులు న్యూక్లియర్ విపత్తు ప్రమాదానికి గురవుతారు. అలాగే, న్యూక్లియర్ ప్రమాదాల నుంచి ఉత్పన్నమయ్యే భారీ బాధ్యతలతో దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రమాదం కలిగే అవకాశాలే ఎక్కువ. ఈ చట్టం సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌లోని సెక్షన్ 17(బి)ను తొలగిస్తుంది. ఈ సెక్షన్ సరఫరా చేసిన ఉపకరణాలలో దాగిఉన్న లోపాలు లేదా స్పష్టమైన లోపాల వల్ల ప్రమాదం జరిగితే సరఫరాదారులను జవాబుదారీగా చేసేది. ఇది అమెరికా ఒత్తిడి కింద జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు 23 మే 2025న జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భారత్ దేశీయ న్యూక్లియర్ బాధ్యత నియమాలను అంతర్జాతీయ నిబంధనలతో సమలేఖనం చేయాలని అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ను ఆదేశించారు.ఈ నిబంధన తొలగింపు మునుపటి న్యూక్లియర్ ప్రమాదాల నుంచి వచ్చిన శాస్త్రీయ నేర్పులకు విరుద్ధం. ఇప్పటివరకు జరిగిన మూడు ప్రధాన ప్రమాదాలు-ఫుకుషిమా, చెర్నోబిల్, థ్రీ మైల్ ఐలాండ్-లలో డిజైన్ లోపాలు ముఖ్య పాత్ర పోషించినట్లు నిరూపితమైంది. శాంతి చట్టం న్యూక్లియర్ సంఘటనకు గరిష్ట బాధ్యతను 300 మిలియన్ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (సుమారు రూ.4,500 కోట్లు)కు పరిమితం చేస్తుంది. కానీ ఇది ఫుకుషిమా విపత్తు శుభ్రపరచడానికి అంచనా వ్యయంలో సుమారు వెయ్యవ వంతు మాత్రమే. అలాగే చెర్నోబిల్ ప్రమాదంలో గోవా పరిమాణంలో ఉన్న ప్రాంతం నివాస యోగ్యం కాకుండా పోయింది. భారత్ దట్టమైన జనాభా కలిగిన దేశం కావడంతో న్యూక్లియర్ విపత్తు నష్టాలు మరింత తీవ్రంగా ఉండవచ్చు. ఈ స్వల్ప బాధ్యత పరిమితి అటువంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి అపర్యాప్తం. ఈ మొత్తం కేంద్ర ప్రభుత్వం, న్యూక్లియర్ ప్లాంట్ ఆపరేటర్ మధ్య విభజించబడుతుంది. ఆపరేటర్ బాధ్యత ప్లాంట్ పవర్ అవుట్‌పుట్ ఆధారంగా గ్రేడ్ చేయబడింది.చిన్న ప్లాంట్లు (150 ఎండబ్ల్యూఈ కంటే తక్కువ) ఆపరేటర్లకు ప్రమాదం ఎంత నష్టం కలిగించిన గరిష్ట బాధ్యత రూ.వంద కోట్లు మాత్రమే. అయితే, చిన్న న్యూక్లియర్ రియాక్టర్ నిర్మాణం, నిర్వహణ వ్యయం ఈ మొత్తాన్ని ఎన్నోరెట్లు మించిపోవచ్చు. ఆపరేటర్ గరిష్ట జరిమానా చెల్లించి భద్రత లోపాలను సరిచేయకుండా ఉండే అవకాశం ఉంది, ముఖ్యంగా శాంతి చట్టం లాభాపేక్షతో కూడిన ప్రయివేట్ ఆపరేటర్లకు తలుపులు తెరిచింది. శాంతి చట్టం అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్‌ను ప్రస్తుత రూపంలోనే కొనసాగిస్తుంది. అంతేకాకుండా, దాని సభ్యులను డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ సెక్రటరీ అధ్యక్షత వహించే అటామిక్ ఎనర్జీ కమిషన్ నియమిస్తుంది. అంటే, రెగ్యులేటర్‌ను నియమించేది దాని సౌకర్యాలను రెగ్యులేట్ చేయాల్సిన సంస్థే. శాంతి చట్టం 2012లో పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన విలువైన సూచనలను పట్టించుకోలేదు. దీనివల్ల ఎన్డీయే ప్రభుత్వం న్యూక్లియర్ రెగ్యులేటర్‌కు స్వతంత్రత ఇవ్వడానికి ఎటువంటి ఉద్దేశం లేదని మాట్లాడటం, న్యూక్లియర్ రియాక్టర్ల సమీపంలో నివసిస్తున్న ప్రజల భద్రతపై పూర్తి నిర్లక్ష్యం వహించడమే అవుతుంది. చట్టం సెక్షన్ 39(4) న్యూక్లియర్ సౌకర్యాలపై సమాచారం పొందే పౌరుల హక్కును రద్దుచేస్తుంది, న్యూక్లియర్ రంగాన్ని ప్రయివేట్, విదేశీ వ్యాపారస్తులకు అనుకూలతకు ఎక్కువ ఉపయోగపడుతుంది. నిబంధన అవకాశాలు, దుర్వినియోగానికి తావిస్తుంది. దేశ న్యూక్లియర్ ఫ్రేమ్‌వర్క్‌ను పూర్తిగా మార్చే ఈ ముఖ్యమైన చట్టం స్వల్ప పార్లమెంటరీ చర్చతో, పార్లమెంటరీ కమిటీ పంపకుండా ఆమోదించబడి నందుకు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బిల్ టెక్స్ట్ 2025 డిసెంబర్ 15న అందుబాటులోకి వచ్చింది,

# జియాగూడ డివిజన్ లోని అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

**సీసీరోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం:**
**జియాగూడ డివిజన్ హనుమాన్ గంజ్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బొహిని దర్శన్**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి04(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తున్నానని డివిజన్ బొహిని దర్శన్ అన్నారు. డివిజన్ పరిధిలోని హనుమాన్ గంజ్ (ఇక్బల్ గంజ్ )ప్రాంతంలో జనరల్ బడ్జెట్ తో మంజురు అయిన నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభమైనాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ పాల్గొని భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ...రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ అన్నారు.జియాగూడలో అనేక సంవత్సరాల నుండి సరిఅయిన రోడ్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తనమీద విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు సేవా చేసి డివిజన్ అభివృద్ధికి పాటుపడతానని,డివిజన్ అభివృధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.తను జియాగూడకు కార్పొరేటర్ ఆయన తర్వాత ముందుగా డ్రైనేజీ లైన్స్,తరువాత వాటర్ లైన్స్,సి.సి రోడ్ పనులు చేయిస్తున్నానని అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సిసి రోడ్స్ వేయడం జరుగుతున్నదని తెలిపారు.రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నయని,రోడ్డు పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.రోడ్డును సాధ్యమయినంత త్వరగా మన్నికతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు కార్పొరేటర్ బొహిని దర్శన్ సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ జైస్వాల్,మనీష్ జైన్ నరసింహులుగౌడ్ సంతోష్ గుప్తా,వెంకటేష్,మురళి,సతీష్,సత్యనారాయణ,శ్రీధర్,జగదీష్,వీరేంద్ర జైస్వాల్, తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ గూడలో ఉచిత వైద్య శిబిరం.. పిల్లల దృష్టిలోపం విముక్తి కోసం పోస్టర్ విడుదల





**రాజేంద్రనగర్,జనవరి04(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ గాంధీభవన్ లో ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డెక్కన్ విజన్ ఐకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉచిత వైద్య శిబిరంలో జర్మన్ టెల్ హాస్పిటల్,సుశీలా నేత్రాలయ మెడికవర్ న్యూహోప్ ఇయర్ రింగ్ సొల్యూషన్,క్లోవ్ డెంటల్ వైద్య సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా ప్రజలను ప్రత్యేకించి చిన్నపిల్లలను దృష్టిలోపం సమస్యల నుంచి విముక్తి కలిగించడానికి అవగాహన కల్పిస్తూ వైద్యులు, స్థానికపుర ప్రముఖులు ప్రత్యేక పోస్టర్లను విడుదల చేశారు.అదేవిధంగా రోగులకు సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డెక్కన్ విజన్ ఐహాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ సుఫియాతో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు,సామాజిక కార్యకర్తలు కొమురయ్య,నల్లింగ్ రమేష్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సులిగ మహేందర్,మేడం మధు సూదన్, సహదేవరెడ్డి,ఎస్బి హరినాథ్ కమలేకర్ రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాకు వ్యతిరేకంగా గోదావరిఖనిలో నిరసన ప్రదర్శన

**కోల్‌సిటీ :** అమెరికా సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం నశించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, ఆయన భార్య సిలియా ఫ్లోరస్ లను అమెరికన్ సైన్యం అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అమెరికా నియంత పోకడలకు వ్యతిరేకంగా మిన్నంటిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఐకృష్ణ, ఇ.నరేష్ మాట్లాడుతూ.. అమెరికా ఐక్య రాజ్యసమితి నియమాలను, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించిందన్నారు. వెనిజులా దేశంలో ఆయిల్ సంపద, నిక్షేపాలను కొల్లగొట్టడానికి తప్పుడు ఆరోపణలతో ఆ దేశంపై దాడి చేసిన అమెరికా అహంకారం పద్ధతి కాదన్నారు. ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులపై అమెరికా దాడిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, చిలుక శంకర్, రామకృష్ణ, రాజేశం, మల్లేశం, కొంరయ్య, ఐఎఫ్ టి యూ నాయకులు మొండయ్య, రాజేందర్, గుండ రాజయ్య, ప్రసాద్, ఎల్లయ్య, ధర్మేందర్, చంద్రయ్య, గడ్డి రాజు, అజయ్, కాంపెల్లి మల్లేశం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ లో డ్రైనేజీ, సీసీ రోడ్ల, మంచినీటి పైపులైన్లను వేయాలని ఎమ్మెల్యేకు వినతి


**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ బస్తీ దవఖాన గల్లీ,ముదిరాజ్ సంఘం గల్లీలలో అండర్ డ్రైనేజీ మొత్తం కుంగిపోయి కూలిపోవడంతో బోర్లలోకి డ్రైనేజీ వాటర్ వస్తుండడంతో స్థానికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి స్థానిక బస్తీ వాసులు వినతిపత్రం అందజేశారు.సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ మంచినీళ్ల పైప్ లైన్లు వేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు బస్తీ వాసులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే బస్తీ దవఖాన,ముదిరాజ్ సంఘం గల్లీలో నూతన మంచినీటి పైపులైన్లు,సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని



బస్తీవాసులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కొంపల్లి రవీందర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోని బస్తీవాసులు కొంపెల్లి రాజకుమార్,జిన్న నరసింహ రవీందర్ గౌడ్, ఎలుకంటి సంధ్య సునీత భాగ్య కాంచన రోజా, సాయిరెడ్డి,శంకర్ రెడ్డి,ఎండి గౌస్ నాగరాజు రామస్వామి చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన జల్లి మోహన్

**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి కుంటలో నివసిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్త రాంబాబు ఇంట్లో వాటర్ హీటర్ కారణంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఫ్రిజ్, వాషింగ్ మెషిన్,ల్యాప్‌టాప్ సహా ఇంట్లోని విలువైన సామాను పూర్తిగా కాలిపోయాయి.ఈ అకస్మాత్తు ఘటనతో రాంబాబు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ బీఆర్ఎస్ జల్లి మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం రూ.10వేలు అందజేయడం జరిగింది.అలాగే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫోన్ ద్వారా రాంబాబుని పరామర్శించి,త్వరలోనే స్వయంగా వారి ఇంటికి వచ్చి పరిస్థితిని పరిశీలిస్తానని, మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడి మరింత ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, ముక్కాల రామకృష్ణ



ముదిరాజ్,ఈరెల్లి రవీందర్ రెడ్డి, శనిగరం తిరుమలేష్,రాచలూరి రామకృష్ణ కోలాని సంతోష్ రెడ్డి,ఫోటోల రాజు,సదానందచారి, యాదగిరి పోచయ్య, ఠాకూర్ ఉమేష్ సింగ్,కటకం సంజయ్,రేణుక,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో సీపీఐ శతజయంతి జీపు జాత..




**బెల్లంపల్లి,జనవరి04(సూర్యరేఖ)** సీపీఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జీపు జాత నిర్వహించారు.భగత్ సింగ్,గుండ మల్లేష్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను విమర్శించారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను గుర్తు చేశారు.తాండూరు నుంచి ప్రారంభమైన జాత 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని 10వ తేదీన రామకృష్ణాపూర్‌లో సభ,జనవరి 18న ఖమ్మంలో సీపీఐ శతజయంతి బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామడుగు లక్ష్మణ్,మేకల దాసు, కలవేన శంకర్,మిట్టపల్లి వెంకటస్వామి,బొల్లం పూర్ణిమ,చిప్ప నరసయ్య,అక్కపెల్లి బాపు,కొండు బానేష్, బొల్లం తిలక్ అంబేద్కర్, గుండ చంద్ర మాణిక్యం,డీఆర్ శ్రీధర్, కొంకుల రాజేష్,రత్నం రాజం,బొల్లం సోని,బియ్యాల ఉపేందర్,మంతెన రమేష్ తదితరులు.

## ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు..

**కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికి జిహెచ్ఎంసి ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తాం.. కొండల్ రెడ్డి**



**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డిని హబ్సిగూడ రామంతపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి,ఉప్పల్ సర్కిల్లోని రామంతాపూర్ హబ్సిగూడ డివిజన్లలో పార్టీ పరిస్థితి ప్రస్తుత పరిణామాలపై వివరంగా చర్చించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,రామంతపూర్ (కంటెస్టెడ్ కార్పొరేటర్)కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తవిడబోయిన గిరిబాబు,గాయం శ్రీధర్ రెడ్డి,లు పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కృషి చేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు.పార్టీకి కష్టకాలంలో వచ్చి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని,రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకు అధిష్టానమే సీట్లు ఇస్తుందని ఈ సందర్భంగా కొండల్ రెడ్డి తెలియజేశారు.

## ముస్లిం దూదేకుల ఫకీర్ నూర్బాషా ప్రజలకు ప్రభుత్వ శుభవార్త..



**నాంపల్లి,హైదరాబాద్, జనవరి 04 (సూర్యరేఖ)** తెలంగాణ ముస్లిం దూదేకుల లేదా ఫకీర్ నూర్బాషా ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుభవార్త లభించింది..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన,రేవంత్ అన్న సహారా మిస్కీనోకేలియే పథకాలకు సంబంధించి అధికారికంగా సర్క్యులర్ విడుదలైంది.ఈ పథకాల ద్వారా మైనారిటీ వర్గాలకు ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించనుందని తెలంగాణ రాష్ట్ర ముస్లిం నూర్భాష& దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రాజమ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ రాజమ్మద్ మాట్లాడుతూ ఈ పై పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు ఈ నెల జనవరి5నుంచి జనవరి10 వరకు అనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని,ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మహమ్మద్ రాజమ్మద్ కోరారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యత ఇవ్వనుండగా,రేవంత్ అన్న సహారా పథకం ద్వారా పేద మరియు బలహీన వర్గాల కుటుంబాలకు సహాయం అందించనుందని అన్నారు.ఈ రెండు పథకాలు ముస్లిం దూదేకుల మరియు నూర్భాషా సమాజాల సామాజిక,ఆర్థిక అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని,ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఇవి స్పష్టమైన ఉదాహరణలని మహమ్మద్ రాజమ్మద్ పేర్కొన్నారు.


# మహిళా సంఘాల రుణాలు పక్కదారి

**మహిళా సంఘాల అవకతవకలపై పట్టించుకునే నాథుడే లేడా..**
**కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన ఫలితం మాత్రం పారే నీళ్లలో పాలు పోసినట్లేనా..**
**జిల్లా స్థాయి అధికారుల బదిలీలు లేక స్థిరంగా ఉండటమే అవకతవకలకు కారణమా..!పర్యవేక్షణ కరువు..**
**జిల్లా కార్యలయంలో ఉండవలసిన అధికారిని మహిళా సంఘ భవనంలో కార్యకలపాల వెనకాల రహస్యమేమి.?**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జనవరి04(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలోని వివిధ మండలాలలో మహిళా సంఘాలలో అవకతవకలు జరుగుతున్న ప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు ఉండడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. చెన్నూరు మండలంలోని ఓగ్రామంలో సిఎ కొంతమంది లీడర్లు కలిసి ఫోర్జరీ సంతకాలు చేసి శ్రీనిధి డబ్బులు కాజేసారని స్వతహాగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి విన్నవించుకున్నారు.దండ పెల్లి మండలం ముత్యంపేట గ్రామంలో సంబంధం లేని వ్యక్తి గ్రూప్ సభ్యుల ఫోర్జరీ సంతకాలు చేసి సిఎ కొంతమంది లీడర్లు కలిసి ఆవకతోకలకు పాల్పడినట్లు జిల్లా స్థాయి ఉన్నతాధికారికి కొంతమంది స్థానికులు విన్నవించుకోగా జిల్లా స్థాయి నుండి కొంతమంది అధికారులను పర్యవేక్షణ కొరకు పంపించారు. నిజాయితీగా అవకతవకలను బయటకు తీయవలసిన అధికారులే ఆఫోర్జరీ సంతకాల బాధ్యత తమది కాదని చెబుతూ చేతులు దులుపుకున్నారు. అవకతవకలకు పాల్పడిన కొంతమంది పర్యవేక్షణ కొరకు అక్కడికి వచ్చిన అధికారులకు శాలువలు పూలమాలతో సత్కరించగా ఆ సంతోషంలో పడిన అధికారులు లోతుగా పరిశీలించకుండా వారి మాటల్లోనే నమ్మి బాధితులకు న్యాయం చేయకుండానే వెళ్ళిపోయారు.ఇప్పటివరకు చెన్నూర్ దండపెల్లిలో జరిగిన ఆవకతోకలపై విచారణ జరపడంలో విఫలమయ్యారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రూపులలో అవకతవకలపై ప్రశ్నించిన వారిని లేనిపోని నిందలతో గ్రూప్లో నుండి తీసివేసి కొంతమంది గ్రూప్ లీడర్లు సీఏలు శ్రీనిధి డబ్బులు కాజేసి బయట బిజినెస్ లు,ఫైనాన్స్ లు నడిపించుకుంటూ ఆరోపణాలు వినిపిస్తున్నాయి.జన్నారం మండలం ఓగ్రామంలో గతంలో మహిళా సంఘాలకు చెందిన ఒక వ్యక్తి సభ్యుల దగ్గర డబ్బులు వసూలు చేసి బ్యాంకులో జమ చేయకుండానే సొంతానికి వాడుకొని సభ్యులు తిరగబడిన తర్వాత అతని దొంగతనం బయటపడగానే అధికారులు రికవరీ చేస్తామని చెప్పిన తర్వాత ఆ వ్యక్తి అడ్రస్ లేకుండా పారిపోవడం ఆరికవరీ ఇప్పటివరకు జరగకపో వడం శోచనీయం.!జన్నారం మండల కేంద్రంలో మహిళా సంఘాలకు చెందిన ఓవ్యక్తి సభ్యుల



ఫోర్జరీ సంతకాలు చేసి లోన్ లేపి సభ్యులకు ఇవ్వకుండానే సొంతానికి వాడుకొని,గ్రూప్ సభ్యులు అడిగినప్పుడు డొంక తిరుగుడు సమాధానాలు చెబుతూ తప్పించుకున్నట్లు తెలుస్తుంది.ఆవ్యక్తిని గ్రూప్ సంబంధిత కార్యకర్తల నుండి తొలగించి ఇతరులను నియమించినప్పటికీ అతని దగ్గర నుండి లోన్ రికవరీ చేయడంలో అధికారులు విఫలమయ్యారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొంతమంది గ్రూప్ లీడర్లు సీఏలు చేసేటటువంటి తప్పిదాల వల్లనే గ్రూప్ సభ్యులకు సరియైన లోన్లు అందక సతమతమవుతున్నట్లు ఆరోపణాలు వినిపిస్తున్నా యి.ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు చెందిన మహిళలు అభివృద్ధి చెందడానికి వ్యాపారం చేసుకోవడానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తుంటే కొంతమంది గ్రూప్ లీడర్లు సీఏలు,మండల స్థాయి సంబంధిత అధికారులు జిల్లా స్థాయి సంబంధిత అధికారులు ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ అవకతవకలకు పాల్పడడం వల్ల నిజమైన పేదవారికి ఈ రుణాలు అందకుండా. ఉద్యోగాలు చేస్తున్నటువంటి,వడ్డీ వ్యాపారం చేస్తున్నటువంటి గ్రూప్ లీడర్లు సీఏలకు మాత్రమే ఈ లోన్లు పరిమితం అవుతున్నాయి. వాళ్లు దశలవారీగా అభివృద్ధి చెందుతున్న సభ్యులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉంటున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ అవకతవకలు జరిగిన దీనిపై సంబంధిత అధికారులు పర్యవేక్షణలోపించడం వల్లనే గ్రామస్థాయి లీడర్లు,మండల,స్థాయి జిల్లా స్థాయి సంబంధిత అధికారులు ఒకరికొకరు తోడు ఉండడం వల్లనే ఈ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణాలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు మహిళా సంఘాలలో ఎక్కడ



న్యాయం జరగడం లేదు.

**-బదిలీలు లేకపోవడమే కారణమా..**

ఇవన్నీ అవకతవకలు జరగడానికి మండల జిల్లా స్థాయి అధికారులు చాలా కాలం నుండి ఒకే చోట స్థిరంగా ఉండటమే కారణమంటూ కొంతమంది ఆరోపిస్తున్నారు.చాలా సంవత్సరాల నుండి వారికి బదిలీలు లేకపోవడం వల్లనే ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయని జరిగిన పట్టించుకోకుండా చూసి చూడనట్లుగా వింటూ ఆవకతోకలకు పాల్పడిన వారికే సహాయపడుతూ బాధితులకు మాత్రం న్యాయం జరగడం లేదని ప్రశ్నించిన సభ్యులకు మాత్రం గ్రూపులలో నుండి తీసివేస్తున్నారని ఆరోపణాలు వినిపిస్తున్నాయి.ఇది ఇలా ఉండగా మహిళా సంఘాలకు చెందినటువంటి ఓఅధికారిని కలెక్టర్ కార్యాలయంలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించవలసి ఉండగా కలెక్టర్ కార్యాలయంలో సంతకాలు పెట్టి మహిళ సంఘ భవనంలో కిందిస్థాయి ఉద్యోగుల తోని తమ కర్తవ్యాలు నిర్వర్తిస్తున్నట్లు ఆరోపణాలు వినిపిస్తున్నాయి.మరి ఈ అధికారానికి ఆభవనంతో సంబంధం ఏముందో.? చాలా సంవత్సరాల నుండి బదిలీ లేకుండా ఒకే చోట పనిచేయడానికి కారణాలేమిటో జిల్లా స్థాయి డిఆర్డిఏ జిల్లా కలెక్టర్ పరిశీలించి జిల్లా స్థాయిలో ఉన్నటువంటి మహిళా సంఘాలకు సంబంధించిన అధికారులను బదిలీ చేస్తూ ఆవకతోకలు జరిగిన చూసి చూడనట్లు ఉంటున్నటువంటి అధికారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చిలుకానగర్ గుట్టపై ఘనంగా విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించిన గుడి మధుసూదన్ రెడ్డి**





**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** చిలుకానగర్ గుట్ట పైన వెలిసిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో విశ్వబ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబ డింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి మధుసూదన్ రెడ్డి హాజరై శ్రీవిశ్వకర్మ సంఘం నాయకులతో కలిసి క్యాలెండర్ను ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా గుడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యతను చాటుతున్న విశ్వబ్రాహ్మణ సంఘం సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీవిశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పోతుకునూరి సీతారాములుచారి,ప్రధాన కార్యదర్శి అలుగోజు ప్రసాద్ చారి,కోశాధికారి కట్టోజు వెంకట రామ నరసయ్యచారి,గౌరవ సలహాదారు లు వడ్లూరి రాజయ్యచారి,కొండోజు అశోక్ చారి మారోజు లక్ష్మీనారాయణచారి నీలకంఠంచారి రాళ్ల బండి నరసింహచారి యాసోజు నరసింహచారి చేపూరి బ్రహ్మచారి,చేపూరి వీరాచారి మొదలగు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు బీసీ అట్రాసిటీ చట్టం తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచన అభినందనీయం..

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిసెట్టి సామేలు**

**ఖమ్మం జనవరి04(సూర్యరేఖ)** బీసీ అట్రాసిటీ చట్టం త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిల్లుగా ఆమోదం పొందబోతోందన్న సమాచారం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిసెట్టి సామేలు అన్నారు.ఇదే విధంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు,ప్రభుత్వ కార్యాలయాలకు బీసీ అట్రాసిటీ చట్టం వర్తింపజేసేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని,గత రెండు సంవత్సరాలుగా నరేంద్రమోడీ, రాష్ట్రపతి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు లేఖల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.దేశ జనాభాలో సుమారు 56 శాతం ఉన్న బీసీలకు బీసీ అట్రాసిటీ చట్టం తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనను,కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. రానున్న కాలంలో



బీసీలకు భూమి హక్కులు, ఉద్యోగ అవకాశాలు,రిజర్వేషన్ల పరంగా పూర్తి న్యాయం జరిగే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## ఘనంగా అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం..



**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** రామంతపూర్ సత్యనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆనంద్ గురుస్వామి బోసు గురుస్వాము,ల ఆధ్వర్యంలో 50మంది అయ్యప్పస్వాములు పదునెట్టాంబడి పూజను భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకుని,గురుస్వాముల నేతృత్వంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గత 40రోజులుగా అయ్యప్ప స్వాములు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. శబరిమల కొండకు బయలుదేరుతున్న ఈ శుభసందర్భంలో అయ్యప్ప స్వాములందరి కోరికలు నెరవేరాలని స్వామి వారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జి.సురేష్,ఎం.మధుస్వామి, విజయ్ నాగరాజు,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ నివాసి హరి కుటుంబానికి అండగా నెమలి అనిల్ కుమార్

**రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేత..**



**ఉప్పల్,జనవరి04 (సూర్యరేఖ)** గత కొన్నిరోజుల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బందులు పడుతున్న మల్లాపూర్ డివిజన్ లోని న్యూభవాని నగర్ కాలనీ వాసి హరి కుటుంబానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అండగా నిలిచారు,మల్లాపూర్ కాంగ్రెస్ కార్యకర్తల సమాచారంతో ఆదివారం హరి కుటుంబాన్ని వారి నివాసంలో నెమలి అనిల్ కుమార్ పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు.అలాగే ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి తగిన పథకాలు ఇప్పించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ అక్బర్,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్,యాసీన్,తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైలార్ దేవ్ పల్లి డివిజన్1అధ్యక్షులు గోదపాండు యాదవ్



**రాజేంద్రనగర్,జనవరి04(సూర్యరేఖ)** నూతన సంవత్సరం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి మైలార్ దేవ్ పల్లి డివిజన్ 1అధ్యక్షులు గోదపాండు యాదవ్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...2026 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని,ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని సంపద, సమృద్ధి కలుగాలని అయన ఆకాంక్షించారు. సంవత్సరకాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా కృషి చేస్తానని,నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు దీవెనలు అందిస్తారని ఆశిస్తూ తోకల శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో నవయూత్ క్లబ్ అధ్యక్షులు కుమార్ స్వామి,కిరణ్. శివ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణాల్లో ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి






మేడ్చల్ జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి రఘునందన్ గౌడ్

**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** వాహనదారులందరూ ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ప్రమాద రహితంగా క్షేమకరమైన జీవితం కొనసాగించాలని మేడ్చల్ జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి రఘునందన్ గౌడ్ సూచించారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఉప్పల్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ...ఈనెల 1వతేదీ నుంచి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్, ఎంఎస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆటో డ్రైవర్లు,భారీ వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే డ్రైవర్ల ఆరోగ్యం అత్యంత కీలకమని, ముఖ్యంగా చూపు లోపాలు ఉన్నప్పుడు ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. అందుకే ఇలాంటి ఆరోగ్య శిబిరాలను విస్తృత స్థాయిలో నిర్వహిస్తూ,డ్రైవర్లలో అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మోటారు వాహనాల పరిశీలకులు రవీందర్ రెడ్డి,ఉమ,సహాయ మోటారు వాహనాల పరిశీలకుడు శ్రీనివాస్,ఆర్టీఏ సభ్యుడు జయపాల్ రెడ్డి,లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కళ్లెం లక్ష్మారెడ్డి, ఎంఎస్ రెడ్డి,లయన్స్ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాంచందర్,పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు సిద్ధమవుతున్న రైతన్నలు..




**నిజాంపేట,జనవరి04(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా రైతులు యాసంగి వరి పంట నాట్లకు సిద్ధమవుతున్నారు.ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవడం బోర్లు మంచిగా పోయడంతో రైతన్నలు వరి నాట్లకే మొగ్గు చూపుతున్నారు.మరికొందరు రైతులు చాలామంది మొక్కజొన్న పంటలు వేయడం జరిగింది.ఏది ఏమైనాప్పటికీ రైతులు మాత్రం వరి పంటలకే మొగ్గు చూపుతున్నారు.ఈసారి మంచు తీవ్రత ఎక్కువగా ఉండడంతో వరితుకాలు పెరగడం లేదు.అదేవిధంగా వాతావరణ పరిస్థితుల అనుగుణంగా వరి నాట్లు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

## నగరంలో ఉచిత మెగావైద్య శిబిరం..




**నిజాంపేట,జనవరి4(సూర్యరేఖ)**మండల పరిధిలోని నగరంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను పరీక్షించి వారికి తగ్గ సూచనలు సలహాలు చేసి ఉచితంగా మందులను అందించారు.మా తండాకు వచ్చి మాఆరోగ్య సమస్యలు తెలుసుకొని ఉచిత మందులను అందించినందుకు గ్రామ వాసులు కృతజ్ఞతలు తెలుపుతూ అజగదాంబ దేవి సేవలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరిఫ్ హుస్సేన్,గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో పాఠకులకు,ఉద్యోగార్థులకు అందుబాటులో అవసరమైన పుస్తకాలు..

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల,జనవరి04(సూర్యరేఖ)** గ్రంథాలయాలలో పాఠకులకు,ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి గ్రంథాలయంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ...విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, సామాగ్రి సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు.జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాఠకులకు, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శారదనగర్ కాలనీలో పర్యటించిన రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్



**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శారదనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ క్షేత్రస్థాయిలో ఆదివారం పర్యటించారు.కాలనీ వాసులతో కలిసి కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీల్లో రోడ్లు,భూగర్భ డ్రైనేజీ విద్యుత్ స్తంభాలు అద్వానంగా ఉన్నాయని,గత పది సంవత్సరాల నుంచి తమ బాధలను ఎవరుకీ చెప్పినా కూడా పట్టించుకోలేదనికాలనీవాసులు తెలిపారు.వారి సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీట్టు గౌడ్,హరీష్ గౌడ్, సుమంత్,రఘువీర్ రెడ్డి,సందీప్,వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూస సత్తయ్య,బెస్త భాస్కర్, మొగిలి లింగం గాండ్ల రమేష్ నరసింహ మహమ్మద్ నయీమ్ సురేష్,సూరి,అబ్దుల్ మథిన్,పూస బాలరాజ్,బుగా పరమేష్ చిన్న,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం..






**ఖమ్మం,జనవరి04(సూర్యరేఖ)** సమాజంలో ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించి,ప్రమాదాలను నివారించాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు.సత్తుపల్లి ఏసిపి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం తల్లాడ పట్టణంలో వాహనదారులకు హెల్మెట్ ధరించటంపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తల్లాడ పట్టణంలోని ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి అవగాహన కల్పనలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు వెల్లడించారు.హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు.ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పనిసరిగా వాడాలన్నారు.రాజకీయ పార్టీల నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వాహనదారులు ర్యాలీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై2 వెంకటేష్,కానిస్టేబుల్స్, రాజకీయ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్ ఇంటర్ నేషనల్ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి04 (సూర్యరేఖ)** నారాయణపేటలోని దామాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ ప్రిన్సిపాల్ అనిత,ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ సలీం,రాఘవరావు చౌదరి,అజారుద్దీన్, రహమతుల్లా శివరాజ్,స్కూల్ సిబ్బందితో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ...ముందుగా మమ్మల్ని ముఖ్యఅతిథులుగా ఆహ్వానించిన స్కూల్ యాజమాన్యానికి, సిబ్బందికి,ధన్యవాదాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ!ఈ స్కూలు రాబోయే రోజుల్లో ఈనారాయణ పేటలో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆ విధంగా ఎప్పటి కప్పుడు టెక్నాలజీని అంది పుచ్చుకుంటూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని,పిల్లలను గొప్ప స్థాయిలో తీర్చిదిద్దాలని,మంచి పేరు సంపాదించాలని చెప్పి మనస్ఫూర్తిగా ఆకాంక్షించడం జరిగింది.

## టీ20 ప్రపంచకప్ కోసం బంగ్లాదేశ్ జట్టు ప్రకటన.. స్టార్ బ్యాటర్‌పై వేటు

ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల బంగ్లాదేశ్ జట్టును ఇవాళ (జనవరి 4) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా లిట్టన్ దాస్ వ్యవహరించనున్నాడు. అతనికి డిప్యూటీగా (వైస్ కెప్టెన్) మొహమ్మద్ సైఫ్ హస్సన్ ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన ఐర్లాండ్ సిరీస్‌కు దూరంగా ఉన్న పేసర్ తస్కిన్ అహ్మద్ రీఎంట్రీ ఇచ్చాడు. వికెట్ కీపింగ్, బ్యాటర్ జాకిర్ అలీ, బ్యాటర్ మహిదుల్ ఇస్లాం అంకోన్‌కు జట్టులో చోటు దక్కలే దు. ఫామ్‌లో ఉన్నా, స్టార్ బ్యాటర్ నజ్ముల్ హసన్ షాంటోపై వేటు పడింది. కాగా, ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ జట్టు గ్రూప్-సిలో పోటీపడుతుంది. ఈ గ్రూప్‌లో వెస్టిండీస్, ఇటలీ, ఇంగ్లండ్, నేపాల్ మిగిలిన జట్లుగా ఉన్నాయి. ఈ టోర్నీలో బంగ్లాదేశ్ ఫిబ్రవరి 7 నుంచి తమ జర్నీ ప్రారంభిస్తుంది.

## బండి లింగమ్మ మృతి పట్ల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ,డీసీసీ అధ్యక్షుడు



**బెల్లంపల్లి,జనవరి04(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణం13వ వార్డుకు చెందిన టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్, బండి రాజ్‌కుమార్ బండి తిరుపతి వారి తల్లి బండి లింగమ్మ శనివారం రాత్రి కన్నుమూశారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లి వియోగాన్ని తలచుకుని కుటుంబ సభ్యుల కళ్ల వెంట అశ్రు ధారలు పారాయి.విషయం తెలుసుకున్న వెంటనే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పాటు మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు తదితర కాంగ్రెస్ నాయకులు బండి లింగమ్మ నివాసానికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె పార్థివదేహం వద్ద నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు."బండి లింగమ్మ అందరితో ఆప్యాయంగా మెలిగే మంచి మనసున్న మహిళ" అని వారు ఆమెనుస్మరించుకున్నారు.ఆమె అంతిమయాత్రలో కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు, స్థానిక వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.ఆ ప్రాంతం మొత్తం విషాద వాతావరణంతో నిండిపోయింది.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయడంక మోగించాలి..


మహేష్ కుమార్ గౌడ్



**కామారెడ్డి,జనవరి 04 (సూర్యరేఖ)** రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి బాన్సువాడ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కామారెడ్డి జిల్లా రాజీవ్ గాంధీ, పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా కన్వీనర్ మహేందర్ రెడ్డికి దిశా నిర్దేశం చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపొందేలా కృషి చేయాలని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# చిలుకానగర్ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్- 2026 ఆవిష్కరణ





**ఉప్పల్,జనవరి 04(సూర్యరేఖ)** శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం, చిలుకానగర్ -2026నూతన సంవత్సరం క్యాలెండర్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఉప్పల్ నియోజకవర్గ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి,చిల్కానగర్ ప్రాంత కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ లు సమావేశానికి హాజరై ఘనంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.పద్మశాలి కుటుంబాలు గత 40-50 సంవత్సరాల క్రింద బాగా బ్రతికిన కుటుంబాలు ఇతరులకు భోజనాలు పెట్టిన కుటుంబాలు ఈరోజు పరిస్థితుల దృష్ట్యా సామాజికంగా వెనుకబడి ఉన్న మాట వాస్తవం వారికి చేయూతనివ్వడానికి వారి కష్టసుఖాలు పాల్పంచుకోవడానికి నేను ముందుంటానని పార్లమెంటు సభ్యుల ఈటెల రాజేందర్ భరోసా ఇచ్చారు.ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. పద్మశాలీలు మానసికంగా బాగా తెలివైన వారు, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు మార్గదర్శనం కావిస్తూ ప్రజాసేవలో మునిగినట్లయితే రాజ్యాధికారం దానంతటదే వరిస్తుందని, రాజ్యాధికారం అనేది మీఇంటికి వచ్చి కట్టబెట్టేది కాదు అని,కష్టపడి ప్రజలకు నచ్చే రీతిలో సేవ చేసినట్లయితే రాజ్యాధికారం సిద్ధిస్తుందని సూచించారు.మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ. మీకోసం కావలసిన సదుపాయాలు ముఖ్యంగా సామాజిక భవనానికి కావలసిన ఆర్థిక సహాయ సహకారాలు నా వంతుగా చేస్తానని వాగ్దానం చేశారు. అల్పసంఖ్యాక మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ...జీవన ప్రమానానికి ఆర్థిక పరమైన సంబంధాలే ముఖ్యం కాదని మానవ సంబంధాలే ముఖ్యమని ఆ విధంగా రాజ్యాధికారం వైపు పద్మశాలీలు ఎదగాలని తెలియజేశారు. ఆవిష్కరణకి కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ గీతా హాజరయ్యారు.పద్మశాలి తెలంగాణ రాష్ట్ర ప్రాంత అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ. కులం అనేది ఐక్యతకు నిదర్శనం వ్యక్తిగత రక్షణకు అవసరమని తెలియజేశారు. అధ్యక్షులు జనగాం ప్రాంత కన్వీనర్ బాలరాజు, జిహెచ్ఎంసి గ్రేటర్ పద్మశాలి సంఘ కన్వీనర్ పాసికంటి మల్లేశం,ప్రముఖ పారిశ్రామికవేత్త హాజరై మీ సంక్షేమానికి నా తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో చిలుకనగర్ పద్మశాలి సంఘము అధ్యక్షులు సకినాల ప్రసాద్ అధ్యక్షతన,దేవసాని బాలచందర్ సమన్వయంతో అంగరంగ వైభవంగా నభూతోన భవిష్యత్ అనే రీతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సమీప ప్రాంత బీరప్పగడ్డ బోడుప్పల్ చౌదరిగూడ పద్మశాలి సామజిక వర్గ సంఘ అధ్యక్షులు, నల్గొండ జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి పున్న రవీందర్ నాయకులు హాజరైనారు.

# వెంకటరెడ్డినగర్ ప్రాంత వాసులకు ఆర్టీసీ బస్సు..!

**బస్టాండ్లల్లో ప్రయాణీకుల కోసం బెంచీల ఏర్పాటు**

**ప్రారంభించిన పరమేశ్వర్‌రెడ్డి**



**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** రామంతాపూర్,వెంకట్‌నగర్ ప్రాంత వాసుల కోసం ఆర్టీసీ సేవలను అందుబాటులోకి తెచ్చామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చొరవతో ఈ ప్రాంత వాసులకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు.ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ వారి అమ్మమ్మ బిళ్ళకంటి ఆండాలు జ్ఞాపకార్ధం రాంరెడ్డినగర్ శ్రీనగర్‌కాలనీ కామాక్షిపురం, సత్యనగర్,సాయికృష్ణనగర మొత్తం 15 ప్రాంతాలలో బస్టాపుల వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను కుర్చీలను ఏర్పాటు చేయించారు.ఇదే కాకుండా ఆర్టీసీ బస్సు వచ్చిపోయే టైమింగ్ బోర్డులను సైతం ఏర్పాటు చేయడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆదివారం శ్రీనగర్‌కాలనీ బస్టాప్‌లో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు, కుర్చీలతో పాటు బస్సు టైమింగ్స్‌కు సంబంధించిన బోర్డులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ రఫీక్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు గరిక సుధాకర్,జలీల్ పాషా ఉపేందర్ రెడ్డి,బుల్లెట్ అశోక్, సందీప్ కుమార్, భాస్కర్,శాగ శ్రీధర్,డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యా రాణి అంబిక్క మెంగ శోభ,ముత్యాల బాబు,ముత్యాల జంగయ్య పూస సత్తన్న,గుడామణి భాస్కర్,జిల్లు,నాగ మల్లయ్య బాపిరెడ్డి,గౌతమ్, కిరణ్,మల్లికార్జున్ పెంటయ్య జంగారెడ్డి,ఉదయ్ కుమార్ మల్లేష్ బ్రహ్మయ్యచారి రాహుల్,శ్రేయస్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు







**నిజాంపేట,జనవరి04(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ రైతు వేదికలో రైతులకు కేవీకే ఆధ్వర్యంలో పంటలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆ పేరును మార్చి రంజీ రాజు యువజన పథకం పేరుతో రూపకల్పన చేశారని దానికి125 రోజులు పని దినాలు ఉంటాయని, అదేవిధంగా గతంలో కేంద్రం 90శాతం రాష్ట్రం10 శాతంతో పనులు జరిగేవని ప్రస్తుతం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60శాతం రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు ఇస్తుందని తెలిపారు.ఫిబ్రవరి వరకు ఈ పథకం రూపకల్పన చేసి ఆరాష్ట్రాలకు అనుగుణంగా అందజేస్తారని తెలిపారు. అదేవిధంగా రైతులు వ్యవసాయ నికి ఉపాధి హామీ పథకాన్ని మళ్లించడం జరుగుతుందని తెలిపారు.అలాగే ప్రస్తుతం రైతులు వారి నాలుగు మాటలు వేశారని నారుమలలో చలి తీవ్రతతో ఎర్రబారడం జరుగుతుందని,అందుకు అనుగుణంగా రైతులు ఉదయం పూట వేడి నీళ్ల పెట్టి జింకు చనిపోయిన వాడుకోవాలని తెలిపారు. అనంతరం రైతులకు లిక్విడ్ మందులను ఫ్రీగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైన్సిస్ట్ శ్రీకాంత్,ఉదయ్ కుమార్,శ్రీనివాస్ ఎఫ్పిఓసిఓ సురేష్,గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన షబ్బీర్ అలీ..



**కామారెడ్డి,జనవరి04(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గ బిక్కనూరు మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ బల్యాలరేఖ సుదర్శన్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదివారం పరామర్శించారు.నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న వేళ సర్పంచ్ అల్లుడు కారు ప్రమాదంలో మరణించారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తీవ్ర మనో వేదానికి గురయ్యారు. బిక్కనూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ కుటుంబంలో రోడ్డు ప్రమాదం రూపంలో పెను విషాదం నెలకొంది ఆదివారం షబ్బీర్ అలీ వారిని పరామర్శించారు.రేఖసుదర్శన్ తో పాటు వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.పార్టీ పరంగా వ్యక్తిగతంగా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## వైద్యరంగ నియంత్రణలో వైద్యులు కాని వారి జోక్యాన్ని పూర్తిగా తొలగించాలి..

**తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డాక్టర్ ఏయేగ్గన శ్రీనివాస్**



**మంచిర్యాల,జనవరి04(సూర్యరేఖ)** వైద్యవృత్తి సమగ్రతను బలోపేతం చేసేందుకు వైద్య రంగ నియంత్రణలో వైద్యులు కాని వ్యక్తుల జోక్యాన్ని పూర్తిగా తొలగించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్,హెల్త్‌కేర్ రిఫార్మ్ డాక్టర్స్ అసోసియేషన్ మంచిర్యాల విభాగం సంయుక్తంగా తీవ్రంగా ఖండించారు.జిఓ229కు వ్యతిరేకంగా టీజి ఎంసి,హెచ్ఆర్ డిఏ సంయుక్తంగా నిరసన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవన్ లో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో టీజీఎంసీ సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జిఓ నెంబర్ 229ను ఖండించారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో ఇప్పటికే ఉన్న సభ్యులకు అదనంగా మరో నలుగురు ఎక్స్-ఆఫీషియో సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం,వైద్య రంగం యొక్క ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాయడమేనని అన్నారు.ఈ జిఓ వల్ల కలిగే టీజి ఎంసి స్వయంప్రతిపత్తికి గొడ్డలిపెట్టు అని అన్నారు. మెడికల్ కౌన్సిల్ అనేది ఒక స్వతంత్ర చట్టబద్ధమైన సంస్థ,ప్రభుత్వ అధికారుల జోక్యం పెరగడం వల్ల కౌన్సిల్ యొక్క వృత్తిపరమైన స్వేచ్ఛ నిర్ణయాధికారం పూర్తిగా దెబ్బతింటాయి అన్నారు. సభ్యుల సంఖ్యను 25నుండి29కి పెంచడం ద్వారా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన వైద్యులు మైనారిటీలోకి నెట్టబడతారు అన్నారు.క్షేత్రస్థాయిలో వైద్యుల సమస్యలు తెలిసిన వారి కంటే,ప్రభుత్వ అధికారుల మాటే చెల్లుబాటు అవుతుందన్నారు.ఈ జీవో తెలంగాణ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం1968 యొక్క ఆశయాలకు,నిబంధనలకు విరుద్ధంగా ఉంది అన్నారు.వైద్య విద్య,నైతిక విలువలు,క్రమశిక్షణ వంటి అంశాలపై వైద్య విద్యార్హత లేని ఐ.ఏ.ఎస్ అధికారులు నిర్ణయాలు తీసుకోవడం ఏ విధంగా సమంజసమని ప్రశ్నించారు. ప్రస్తుతం టీజీఎంసీ నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్న తరుణంలో,ఇలాంటి మార్పులు ఆ ప్రక్రియను బలహీనపరిచే ప్రమాదం ఉందని,జిఓ 229ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని,నకిలీ వైద్యంపై టీజీఎంసీ తీసుకుంటున్న చర్యలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలి అన్నారు.వైద్య వృత్తి పవిత్రతను, స్వతంత్రతను కాపాడటంలో ఐఎంఏ,హెచ్ ఆర్డిఏ మంచిర్యాల ఎల్లప్పుడూ ముందుంటాయని అన్నారు.అధికారుల నియంత్రణ కోసం ప్రజారోగ్యాన్ని,వైద్యుల హక్కులను త్యాగం చేయడాన్ని మేము సహించబోముఅన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, హెచ్ ఆర్డిఏ మంచిర్యాల యూనిట్ సభ్యులు,టాస్క్ ఫోర్స్ టీమ్,అధ్యక్షులు,కార్యదర్శి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మంచిర్యాల చాప్టర్ అధ్యక్షులు,కార్యదర్శి హెల్త్‌కేర్ రిఫార్మ్ డాక్టర్స్ అసోసియేషన్ మెడికల్ టాస్క్ ఫోర్స్ టీమ్ మంచిర్యాల డాక్టర్ యేగ్గన శ్రీనివాస్,టీజీఎంసీ మెంబెర్ ఇతికల్ అండ్ ఆంటిక్వాకరీ మెంబెర్ స్టేట్, డాక్టర్ సంతోష్ చందూరి,టీజీఎంసీ కోఆప్షన్ మెంబెర్, డాక్టర్ రవిప్రసాద్ రావుల ఐఎంఏ అధ్యక్షులు,డాక్టర్ అనిల్ ముత్తినేని,హెచ్ ఆర్డిఏ అధ్యక్షులు, ఐఎంఏ మంచిర్యాల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక ప్రయోజనాలు

**రైతులు నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి..**
**మరికల్ లో విస్తృతంగా పర్యటించిన సెంట్రల్ నోడల్ అధికారి రమణకుమార్**





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి04(సూర్యరేఖ)** రైతులు నూతన పద్ధతిలో వ్యవసాయం చేయాలని, పంటల మార్పిడితో అధిక లాభాలు పొందవచ్చని జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోఆపరేషన్/ పీఎండీడీకేవై సెంట్రల్ జోనల్ అధికారి రమణ్ కుమార్ తెలిపారు.రెండు రోజులు నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పీఎండీడీకేవై కమిటీ సభ్యులతో సమీక్ష చేసిన విషయం విదితమే.రెండో రోజు ఆదివారం సెంట్రల్ జోనల్ అధికారి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మరికల్ మండల కేంద్రాన్ని సందర్శించారు.గ్రామ రైతు శరణప్పకు చెందిన ఆముదం పంట,టమాట తోటను ఆయన పరిశీలించారు. పంట కోత అయిన తర్వాత గడ్డిని తొలగించేందుకు నిప్పు పెట్టడంతో పొలం నల్లగా మారడం గమనించిన ఆయన పొలాల్లో నిప్పుపెట్టరాదనీ సూచించారు.ఆ ప్రాంత రైతులతో ముఖాముఖి నిర్వహించారు.గత 40ఏళ్ల క్రితం మన పెద్దలు ఒకే పద్ధతిలో వ్యవసాయం చేసే వారని,అప్పట్లో వ్యవసాయ అధికారులు ఉండేవారు కాదని అప్పుడు ఒకే పద్ధతిలో వ్యవసాయం చేసే వారని ఆయన తెలిపారు. కాలాను గుణంగా ప్రస్తుతం క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పర్యటించి పంటల మార్పిడి,వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త కొత్త మార్పుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందని,అందుకు అనుగుణంగా రైతులు క్రాఫ్ డైవర్షన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఇదంతా కేవలం అధికారులు కార్యాలయంలో కూర్చుని చేయలేమని, వ్యవసాయ విస్తీర్ణ అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని,అందుకే కేంద్రం నుంచి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు తాను వచ్చానని సెంట్రల్ నోడల్ అధికారి రమణకుమార్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నోడల్ అధికారి అభినందించారు.ఒకే రకమైన పంటలు పండించడం ద్వారా నేలల్లో సారవంతం తగ్గుతుందని,పంటల మార్పిడి అవశ్యకత ఉందన్నారు.స్పందించిన ఆయన సీసీఐ కేంద్ర మేనేజర్ తో అక్కడినుంచే ఫోన్ లో మాట్లాడి పత్తి కొనుగోళ్లలో జిల్లా రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పీఎండీడీకేవై బేస్ లైన్ డాటా ప్రస్తుత స్టేటస్ ప్రకారం కార్యాచరణ రూపొందిం చుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అలాగే జిల్లాలో డైరీ ఫామ్ ను,ఫౌల్ట్రీ,గొర్రెల షెడ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డిని ఆదేశించారుని జిల్లాకు చెందిన రైతుల మొబైల్ ఫోన్లలో వాతావరణ మార్పులు,వ్యవసాయ పంట ఉత్పత్తుల ధరలను తెలిపే యాప్ లను ఏఈఓలు డౌన్ లోడ్ చేసి ఇవ్వాలని సూచించారు.జిల్లాలోని నర్వ, మరి కల్ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగు అధికంగా ఉందని హార్టికల్చర్ అధికారి సాయిబాబా తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటల సాగును చూసిన సెంట్రల్ నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగతా రైతులు మారిన వాతావరణపరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను వినియోగించుకుని వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ (ఎఫ్ఏసీ)ఉమా శంకర్ ప్రసాద్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి,డిఆర్డిఓ మొగులప్ప,జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్,పశుసంవర్ధకశాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డు అధికారి షణ్ముఖచారి ఎల్డీఎం విజయ కుమార్,డిపివో సుధాకర్ రెడ్డి,తహాసిల్దార్ రామ్ కోటి,గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య,ఉపసర్పంచి ఎండీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో మక్తల్ -నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టు పూర్తి

**రైతులకు ఎకరానికి రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారం..**
**భూనిర్వాసితుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి**





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి04 (సూర్యరేఖ)** మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు పరిహార చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా,పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...ఈ ప్రాజెక్ట్ కోసం పోరాటం చేసిన అన్నీ పార్టీలకు,ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ప్రాజెక్ట్ కోసం భూమి ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృత్జ్ఞతలు తెలియజేశారు. భారతదేశ చరిత్రలో ఏ ప్రాజెక్ట్ కు ఇంత నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు.నారాయణపేట ప్రాంతమంతా వర్షాధారిత ప్రాంతం అని ఇక్కడ ప్రాజెక్ట్ కట్టాల్సిన ఆవిష్యకత ఎంతైనా ఉందన్నారు.దానికి మక్తల్- నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఒక్కటే శరణ్యమన్నారు.సీఎం మన ప్రాంతం బిడ్డ కాబట్టే భూనిర్వాసితులకు 14లక్షల నుండి 6లక్షలకు పెంచి 20లక్షల నష్ట పరిహారం వచ్చిందని తెలిపారు. ఎకరానికి ఆరు లక్షలు పెంచేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కష్టపడ్డానని తెలిపారు.నాకు ఏమి ఇవ్వకున్నా రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి అని సీఎం దగ్గర ప్రాధేయ పడ్డానని వివరించారు.4500 కోట్లతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్ట్ ను రెండేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నాడని తెలిపారు. జీవో 333మిగతా ప్రాంత రైతులకు వరప్రదాయిని అయ్యిందన్నారు.ఈ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులు డబ్బులు వృధా చేయకుండా మళ్ళీ భూమి కొనుక్కోండని వారికి సలహా ఇచ్చారు. గతంలో లాగా కాకుండ ఇప్పుడు డబ్బులు ఇచ్చాకే ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 30కిలోమీటర్లల దూరంలో ఉన్న కృష్ణానది నుండి నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా కమిషన్ల కోసం 330 కిలో మీటర్ల దూరం తిప్పి నీళ్లను తెచ్చే ప్రయత్నం చేశారని విమర్శించారు.ఆంధ్రాలో సర్ ఆర్థర్ కాటన్ లాగా మక్తల్ -నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టుతో రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంలో నిలిచిపోతడన్నారు.ఈ జిల్లాలో ప్రతి గ్రామానికి బీ.టీ రోడ్డు వేయించే బాధ్యత నాది అని తెలిపారు.210 కోట్లతో మక్తల్ – నారాయణపేట 4లేన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.విద్య,ఉద్యోగం, అభివృద్ధి సంక్షేమంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కాంగ్రెస్ నాయకుడు శివకుమార్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్,ఆర్.డి. ఓ రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో గంజాయి పట్టివేత



**కామారెడ్డి,జనవరి04(సూర్యరేఖ)**కామారెడ్డిజిల్లా కేంద్రంలో నరసన్నపల్లి చౌరస్తా వద్ద శనివారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆటోను ఆపి అనుమానంతో తనిఖీ చేయగా అందులో ఏర్పడకుండా దాచిన గంజాయిని పోలీసులు గుర్తించారు.వెంటనే ఆటోలో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నేరని నియంత్రణ ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. అందులో భాగంగానే ఆపరేషన్ కవాచ్. కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం గణనీయమైన ఫలితాలు ఇస్తుందని ఈ కార్యక్రమంలో అంతరాష్ట్ర దొంగతనాలు రోడ్డు ప్రమాదాలు తగ్గుదల గంజాయి రవాణా వంటి అక్రమ కార్యక్రమాలను అరికట్టడంతో పాటు జిల్లాలో నేరాలు అదుపులోకి తీసుకు వస్తున్నామని ఆయన తెలిపారు.శనివారం రాత్రి తీవ్రమైన చలిలో కూడా విధులు నిర్వహిస్తూ అప్రమత్తంతో వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నేరస్తుల పట్టివేతలో కీలకపాత్ర పోషించిన ఏఎస్ఐ నరసయ్య,హెడ్ కానిస్టేబుల్ సుబ్బారెడ్డి, నాయక్ సంతోష్,బలరాం భూపతిలను జిల్లా ఎస్పీ రాజచంద్ర అభినందించి క్యాష్ రివార్డ్ తో సత్కరించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం..

**మున్సిపల్ ఎన్నికల్లో సమన్వయంతో ముందుకెళ్లాలి..**
**దుర్గం చిన్నయ్య**



**బెల్లంపల్లి,జనవరి04(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ స్థాయి విస్తృత సమావేశం జరిగింది.ఈ సమావేశానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సమావేశంలో మాట్లాడిన ఆయన, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నిబద్ధతతో పనిచేసిన వారికి రానున్న రోజుల్లో తగిన గుర్తింపు,బాధ్యతలు కల్పిస్తామని చెప్పారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు సుదర్శన్,బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్, పట్టణ యువజన అధ్యక్షుడు అరుణ్,మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్

**కోరని దయానంద్(డేవిడ్)**



**రాజేంద్రనగర్,జనవరి04(సూర్యరేఖ)** నూతన సంవత్సరం సందర్భంగా వికారాబాద్ మాజీజడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్(డేవిడ్)ఆదివారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వికారాబాద్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ.. ఆలోచనలు,ఆశయాలు,లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ వార్డు మెంబర్స్ శివ,కెన్ని తదితరులు పాల్గొన్నారు.2026లోకి అడుగుపెట్టిన వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## క్రైస్తవులకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించాలి..

**గోనె సోలోమొన్ రాజు,కు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి..**
**రెవరెండ్ డాక్టర్ కె.మతానియేల్**





**రాజేంద్రనగర్,జనవరి04(సూర్యరేఖ)** తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టియుసీపిఎ)ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గోనె సోలోమొన్ రాజు,ను కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ కె.నతానియేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.క్రైస్తవులను సంఘటిత పరిచి వారి హక్కుల కోసం పోరాడుతున్న సోలోమన్ రాజు,ను గుర్తించి ముఖ్యమంత్రి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం పాస్టర్లు,విశ్వాసుల తరపున కోరుతున్నామన్నారు.గత ఎన్నికల్లో క్రైస్తవులు అంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు రాష్ట్రంలో ఒక ఎమ్మెల్సీ, రాజ్యసభ, రెండు రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.

# చిల్కానగర్ డివిజన్లోని బీరప్పగడ్డలో సుడిగాలి పర్యటన చేసిన రాష్ట్ర నాయకులు బన్నాల

**బీరప్పగడ్డలో రూ.95 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్**





**ఉప్పల్,జనవరి04(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బీరప్పగడ్డ ప్రాంతంలో సుమారు రూ.95 లక్షలతో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. జరుగుతున్న సిసి రోడ్డు పనులు కాంట్రాక్టర్ ఆలస్యంగా పనులు చేపడుతున్నాడని బస్తీ వాసుల అభ్యర్థన మేరకు వెంటనే బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బస్తీ పర్యటన చేసి నూతన సిసి రోడ్ నిర్మాణ స్థలం నుండే కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడుతూ...సిసి రోడ్డు నిర్మాణ పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరత గతిన పనులు పూర్తిచేసి బస్తీ వాసులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంక్రాంతిలోపు నూతన రోడ్లపై వారి వారి ఇంటి ముందర సంక్రాంతి ముగ్గులు వేసుకునే విధంగా వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని వారికి చెప్పడం జరిగింది.జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ కేదారికి కాంట్రాక్టర్ తో త్వరత గతిన పనులు పూర్తి చేసే విధంగా చూడాలని కోరడం జరిగింది. అదేవిధంగా బీరప్పగడ్డ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న వీధులలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్లైన్ పనుల కాంట్రాక్టర్ తో కూడా మాట్లాడుతూ...వీలైనంత తొందరలో పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని,సీసీ రోడ్డు కూడా శాంక్షన్ అయ్యిఉన్నదని,వెంటనే సిసి రోడ్డు పనులు కూడా పూర్తి చేసి నూతన రోడ్డుపై బస్తీ వసూలు సంక్రాంతి బుగ్గులు వేసుకునే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బీరప్పగడ్డ బస్తి వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధిక యూరియా వాడకంతో అనారోగ్యం తప్ప.. అధిక దిగుబడిరాదు

**యూరియా అధిక వాడకంతో యవతలో సంతానోత్పత్తి శక్తితగ్గే ప్రమాదం..**

**యూరియా చౌక అని ఎక్కువగా వాడకండి..**

**వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,జనవరి04(సూర్యరేఖ)** ఇటీవల వివిధ జిల్లాల్లో తాము సేకరించిన ప్రాథమిక సమాచారం ప్రకారం రాష్ట్రంలోని అధిక శాతం రైతాంగం వివిధ పంటల్లో శాస్త్రీయ అవసరానికి మించి 50నుంచి100 శాతం అధికంగా యూరియా వాడుతున్నట్లు తెలుస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.యూరియా ఎక్కువగా వాడితే అధిక దిగుబడులు వస్తాయని రైతాంగంలో అపోహ ఉందని,అది సరికాదని జానయ్య వివరించారు.అధికంగా యూరియా వాడడం వల్ల అధిక దిగుబడులు రాక పోగా ఆయా పంట ఉత్పత్తులలో రసాయన అవశేషాలు నిండిపోయి తద్వారా మానవ అనారోగ్యానికి దారి తీస్తుందని, వివిధ శాస్త్రీయ ప్రయోగాలు నిరూపించాయని ఆయన విశ్లేషించారు.అంతే కాకుండా నేలలో కూడా రసాయన అవశేషాలు పేరుకుపోయే ప్రమాదం ఉంటుందన్నారు.తద్వారా నేలలోని పోషకాల లభ్యత,నాణ్యత తగ్గిపోతుందని ఆయన తెలిపారు. దీనితో పాటు అధిక యూరియా వాడకం వల్ల మొక్కల్లో నిరోధక శక్తి తగ్గుతుందని చీడ పీడల బెడద పెరుగుతుందనీ. వాటి నివారణకు అధికంగా క్రిమిసంహారకాలు వాడాల్సి వస్తుందని జానయ్య గుర్తు చేశారు. మొక్కలకి నత్రజని అవసరమే కానీ అందుకు ఎక్కువగా యూరియా వాడాల్సిన అవసరం లేదన్న విషయాన్ని జానయ్య రైతాంగానికి సూచించారు. ఇతర ఎరువుల కంటే చౌకగా యూరియా దొరకుతున్న కారణంగా రైతులు యూరియాని ఎక్కువగా వాడవద్దని జానయ్య రైతులకు సూచించారు.అవసరం అయిన మేరకే యూరియా వాడి నేల,నీళ్ళ లభ్యత,నాణ్యతలని కాపాడుతూ భవిష్యత్ తరాల ప్రయోజనాల పరిరక్షణకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.

**-అధిక యూరియాతో యువతలో సంతానోత్పత్తి శక్తి తగ్గే ప్రమాదం..**

ఇటీవల నిర్వహించిన వివిధ ప్రాథమిక ప్రయోగ ఫలితాల ఆధారంగా అధిక యూరియాతో పండించిన ఆహారపంటల వినియోగం కారణంగా వివిధ జంతువులలో సంతానోత్పత్తి తగ్గుతుందని జానయ్య తెలిపారు.అదే విధంగా యూరియా అధికంగా వాడకంతో పండిన ఆహార ఉత్పత్తుల వినియోగం వల్ల కాన్సర్ కిడ్నీ సంబంధిత



ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందనీ,యువత లోనూ సంతానోత్పత్తి శక్తి తగ్గే ప్రమాదం పొంచి ఉందని జానయ్య ఆందోళన వ్యక్తం చేశారు.2022లో యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంటల్ అసెంబ్లీ విడుదల చేసిన కెమికల్ ఫర్టిలైజర్ అండ్ హెల్త్ అనే నివేదికలో ఈ అంశాన్ని పేర్కొందని తెలిపారు.ఈ అంశంపై పీజేటీఏయులోని ఆహార,పోషణ పదార్థాల విభాగం ద్వారా మరింత లోతుగా పరిశోధనలు నిర్వహిస్తామని అల్దాస్ జానయ్య ఈ సందర్భంగా ప్రకటించారు.

# సిఐటియు మహాసభలలో కార్మిక సమస్యలపై వినూత్న పోరాటాలకు శ్రీకారం

**17వ రాష్ట్ర మహాసభల గోడ ప్రతుల ఆవిష్కరణ..**
**సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్,బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్**





**మందమర్రి,జనవరి04(సూర్యరేఖ)** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల17,18తారీకులలో జరుగు17వ రాష్ట్ర మహాసభలలో కార్మిక సమస్యలపై వినూత్న పోరాటాలకు శ్రీకారం చుట్టనున్నట్లు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్,బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్ స్పష్టం చేశారు.బ్రాంచ్ ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో ఈనెల 17,18 తారీకులలో జరుగు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు 17వ రాష్ట్ర మహాసభల గోడ ప్రతులను డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ నాగరాజు గోపాల్,బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్ తో పాటు బ్రాంచ్ కమిటీ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇప్పటికే మందమర్రి బ్రాంచ్ కమిటీలో పూర్తిస్థాయిలో యువకులకు అవకాశం కల్పించామని,ఏరియాలో జరుగు మహాసభలతో మరింత నూతన ఉత్సాహంతో సంస్థను కాపాడుకునేందుకు,కార్మిక సమస్యలపై సరికొత్తగా పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు.సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు రాకపోవడంతో కార్మికులకు ఇవ్వాల్సిన డిఎ కూడా ఇవ్వడం లేదని, అధికారులకు పిఆర్పి ఇవ్వడంలేదని,సంస్థ మెల్లిమెల్లిగా ఆర్థిక సంక్షోభంలోకి నెట్టపడే అవకాశం ఉన్నదని,సింగరేణి నిధులని వాడుకుంటున్న ప్రభుత్వాలు బకాయిలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.సింగరేణి ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోను సింగరేణి కార్మికులకు సొంతింటి కల, పెర్క్స్ మీద ఐటి మాఫీ,మారుపేర్ల సమస్య,విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పి గెలిచాక పట్టించుకోవడంలేదని,ఈ పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పాలకులకు ప్రతికూల ప్రభావాలు ఎదురుగాక తప్పదన్నారు. లేబర్ కమిషనర్ సింగరేణికి నిర్వహించిన రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసిందని యాజమాన్యం అన్ని యూనియన్లను సమానంగా చూడాలని,హాజరు పడిపై పైన గాలికి తిరిగే నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు.గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో యాజమాన్యంకు అనుకూలంగా ఉంటున్న గుర్తింపు సంఘం,సర్కార్ సంఘాలు రెండు కలిసి కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు.లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ,బొగ్గు రంగం పట్ల ప్రభుత్వ యాజమాన్య విధానాలకు నిరసనగా ఫిబ్రవరిలో జరిగే సమ్మెలో కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని సమ్మె హక్కును తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్,దెబ్బటి శ్రీనివాస్ ఆర్గనైజర్లు చైతన్య రెడ్డి,లింగాల రమేష్, వివిధ గనుల పిట్ సెక్రటరీలు నాగవల్లి శ్రీధర్,బుద్ధ సురేష్,భేతి భరత్,బద్రి ఆదర్శ్,ఆర్.శ్రీనివాస్,జుట్టు అజయ్,దుర్గం రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## గిగ్ కార్మికుల సామాజిక భద్రతకు 90 రోజుల పని నిబంధన



కేంద్ర ప్రభుత్వం గిగ్‌వర్కర్లకు సంబంధించిన సామాజిక భద్రతా ప్రయోజనాలు అందించేందుకు కొత్త ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. ఈ ప్రయోజనాలు పొందడానికి ఒక ఆర్థిక సంవత్సరంలో ఒకే అగ్రిగేటర్ వద్ద కనీసం 90 రోజులు లేదా ఒకటి కంటే ఎక్కువ అగ్రిగేటర్ల వద్ద మొత్తం 120 రోజులు పనిచేయాలి. ఇటీవల గిగ్‌వర్కర్లు సామాజిక భద్రత, మెరుగైన వేతనాలను డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్రం ముసాయిదా నిబంధనలు తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఒక రోజుకు ఒక అగ్రిగేటర్ వద్ద పని చేసినా,ఆ రోజు మొత్తం ఒక రోజుగా పరిగణలోకి వస్తుంది. ఒక గిగ్‌వర్కర్ అగ్రిగేటర్ కోసం చేసిన పనికి ఆదాయం సంపాదిస్తే, వారు ఎంత సంపాదించారనే దానితో సంబంధం లేకుండా, ఆ రోజున వారు పనిలో చేసినట్లుగా పరిగణలోకి వస్తుందని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ముసాయిదా నిబంధనలకు సంబంధించి తుది నోటిఫికేషన్‌కు ముందు అభిప్రాయాలు చెప్పాలని కేంద్రం కోరింది. 30-45 రోజుల వ్యవధిలో అభ్యంతరాలు మరియు సూచనలను ఆహ్వానించింది. ఏప్రిల్ 1 నుంచి నాలుగు లేబర్ కోడ్‌లలోని అన్ని నిబంధనలను పూర్తిగా అమలు చేయాలనే కార్మిక మంత్రిత్వ శాఖ ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, ఇటీవల డిసెంబర్ 25, 31 తేదీల్లో దేశవ్యాప్తంగా ఉన్న గిగ్‌వర్కర్లు సమ్మె బాట పట్టిన సంగతి తెలిసిందే. సామాజిక భద్రత, మెరుగైన వేతనాలను వారు డిమాండ్ చేశారు. అలాగే, 10 నిమిషాల్లో డెలివరీ విధానాన్ని పూర్తిగా చేయాలని డిమాండ్ చేశారు.

## రష్యా నుంచి చమురు దిగుమతుల వివరాలు ఇవ్వండి

అమెరికా ఆంక్షలకు తలొగ్గకుండా డిస్కౌంట్ ధరకు లభిస్తోన్న రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తోంది ఈ నేపథ్యంలో రష్యా నుంచి వారంపాటు చేసిన కొనుగోళ్ల వివరాలను ఇవ్వాలంటూ దేశ రిఫైనరీలను కేంద్రం అడిగినట్లు సమాచారం. అలాగే అమెరికా నుంచి చమురు దిగుమతుల వివరాలను కూడా అడిగినట్లు తెలుస్తోంది. అమెరికాతో ట్రేడ్ డీల్‌కు సిద్ధమైన నేపథ్యంలో ఈ డేటా తీసుకుంటున్నట్లు ఆంగ్ల డియా కథనాలు వెల్లడించాయి. 2022లో ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన రష్యాపై పశ్చిమదేశాలు ఆంక్షలు విధించాయి. రష్యా రాయితీ ధరలకు చమురును విక్రయించడం ప్రారంభించడంతో, మన దేశం అతిపెద్ద దిగుమతిదారుగా మారింది. ఫలితంగా మొత్తం మన చమురు దిగుమతుల్లో రష్యా వాటా 1% నుంచి 40 శాతానికి చేరింది. దీనిపై అమెరికా, దాని మిత్ర దేశాలు గగ్గోలు పెడుతున్నాయి. రష్యా సంస్థలు రాస్‌నెఫ్ట్, లుక్‌ఆయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించింది. అలాగే భారత్‌పై 50 శాతం సుంకాలు వేసిన సంగతి తెలిసిందే. భారత్‌తో తన వాణిజ్య లోటును తగ్గించుకోవాలని చూస్తోన్న యూఎస్‌ఏ.. వాణిజ్య ఒప్పందం చర్చల్లో భాగంగా టారిఫ్‌ల ద్వారా భారత్‌పై ఒత్తిడి తీసుకువస్తోంది. ఈ పరిణామాల వేళ.. రష్యా, అమెరికా చమురు కొనుగోళ్లకు సంబంధించిన డేటాను కేంద్ర ప్రభుత్వానికి చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ రిఫైనరీలను అడిగింది. ఈ సమాచారం ఇవ్వాలని పీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. అమెరికాతో చర్చల సమయంలో ధ్రువీకరించిన సమాచారం అందుబాటులో ఉండేలా చూసుకుంటుందని డియా కథనాలు పేర్కొన్నాయి.

## బ్రూక్, రూట్ అర్ధ శతకాలు.. తొలిరోజు ఇంగ్లండ్‌దే ఆధిపత్యం..!



మెల్‌బోర్న్ టెస్టులో విజయంతో యాషెస్ సిరీస్‌లో బోణీ కొట్టిన ఇంగ్లండ్ సిడ్నీలోనూ జోరు చూపించింది. సిరీస్‌లో మొట్టమొదటిసారి ఆ జట్టు బ్యాటర్లు క్రీజులో నిలబడి తొలి రోజే ఆలౌట్ గండాన్ని అధిగమించారు. ఓపెనర్లు విఫలమైనా.. హ్యారీ బ్రూక్(78 నాటౌట్), జో రూట్(72 నాటౌట్)లు ఆస్ట్రేలియా బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ అర్ధ శతకాలు బాదారు. ఫలితంగా.. తొలిరోజు ఆట ముగిసే సరికి ఇంగ్లండ్ 3 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. సిడ్నీ టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ తొలి రోజు ఆధిపత్యం చెలాయించింది. వెలుతురు లేమి కారణంగా 45 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైనా పర్యాటక జట్టు మిడిలార్డర్ బ్యాటర్లు క్రీజునంటుకుపోయారు. ఓపెనర్లు బెన్ డకెట్(27), జాక్ క్రాలే(16)లు శుభారంభమిచ్చినా స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. కాసేపటికే బొలాండ్ ఓవర్లో జాకబ్ బెథెల్(10) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన జో రూట్(72 నాటౌట్), హ్యారీ బ్రూక్(78 నాటౌట్)లు ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వలేదు. 57కే మూడు కీలక వికెట్లు పడిన వేళ వీరిద్దరూ ఏకొంచెం తడబడినా, ఒక చెత్త షాట్ ఆడినా ఇంగ్లండ్ ఆలౌటయ్యేది. కానీ, వీరు చెక్కుచెదరని ఏకాగ్రతతో క్రీజులో పాతుకుపోయి స్కోర్‌బోర్డును నడిపించారు. ఆస్ట్రేలియా బౌలర్ల వ్యూహాలను చిత్తు చేస్తూ రూట్, బ్రూక్ అర్ధ శతకాలతో స్కోర్ 200 దాటించారు. నాలుగో వికెట్‌కు 150 పరుగులు రాబట్టడంతో ఆసీస్ బౌలర్లు నీరుగారిపోయారు. రెండో రోజు కూడా ఈ ద్వయం సెంచరీలు సాధిస్తే ఇంగ్లండ్ పటిష్ట స్థితిలో నిలిచినట్టే. వరుసగా..పెర్త్, బ్రిస్బేన్, అడిలైడ్‌లో ఓడిన ఇంగ్లండ్ సిరీస్‌ను కోల్పోయిన విషయం తెలిసిందే.


# భట్టీలలో మగ్గుతున్న బాల్యం

**ఇటుక బట్టీల్లో పనికి చిన్నారులు..**
**బాల్యం నుంచే చదువుకు దూరం..**
**కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్న యజమానులు..**
**నిబంధనలకు విరుద్ధంగా జోరుగా ఇటుక బట్టీల దందా..**
**పట్టించుకోని అధికారులు..**









చేతిలో బలపం పట్టి చదువుకోవాల్సిన చిన్నారులు ఇటుకలు మోస్తూ బట్టీలోనే మగ్గిపోతున్నారు. బట్టీల వ్యాపారులు విద్యాహక్కు కార్మిక,వాల్టా, చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. చాలీచాలనీ జీతాలు చెల్లించి కార్మికుల శ్రమను యజమానులు దోచుకుంటున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు. కోట్లలో వ్యాపారం..లక్షల్లో ఆదాయం వస్తున్నా పన్నులు వసూళ్లు చేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు..

**మాసాయపేట,జనవరి 04(సూర్యరేఖ)** మాసాయిపేట మండలంలో ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా నడుస్తున్నది. మండలంలోని పలు గ్రామాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఇటుకబట్టీల యజమానులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కుటుంబంతో సహా వచ్చి...పొట్టచేతపట్టుకుని ఒడిశా తదితర రాష్ట్రల నుంచి పేదలు ఉపాధి కోసం బట్టీల్లో పనిచేయడానికి వ్యాపారులతో ఒప్పందం కుదుర్చుకుంటారు. ఇలా ఎన్నో కుటుంబాలు వారి పిల్లలతో సహా వచ్చి పనిచేస్తున్నారు. వీరిలో 14 సంవత్సరాలులోపు పిల్లలతో కూడా పని చేయిస్తూ విద్యాహక్కు చట్టాన్ని విస్మరిస్తూ రాత్రింబవళ్లు పని చేయించుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకొనే నాథుడే లేదని పలువురు వాపోతున్నారు. అధికారులు ఎప్పుడో ఓసారి నామమాత్రంగా దాడులు జరిపి చేతులు దులుపేసుకుంటున్నారే తప్ప చర్యలు శూన్యమనే ఆరోపణలున్నాయి.

**-కార్మికుల శ్రమ దోచుకుంటున్న యజమానులు..**

కార్మిక చట్టానికి లోబడి కార్మికులకు చెల్లించాల్సిన కూలి కంటే తక్కువగా చెల్లించి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వారి శ్రమను యజమానులు దోచుకుంటున్నారు. ఆరునెలల్లో ఒప్పందం ప్రకారం వారికి వాయిదాల ప్రకారం జీతాలు చెల్లిస్తున్నారు. ఈ ఆరు నెలల్లో వారు ఎలాంటి అనారోగ్యానికి గురైనా,ప్రాణాలు పోయినా యజమానులు పట్టించుకోరు. బట్టీలల్లో పనిచేసే కార్మికులకు కనీసం బీమా సౌకర్యం కల్పించాలన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా బట్టీ యజమానులకు లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-పన్నులకు వ్యాపారుల ఎగనామం..**

గ్రామాల్లో నిర్వహించే ఇటుక బట్టీల వ్యాపారస్తులు పన్నులకు ఎగనామం పెడుతున్నారు. లక్షల్లో ఖర్చుచేసి కోట్లల్లో ఆదాయం సంపాదిస్తున్న వీటి నిర్వాహకులు ఆయా గ్రామపంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. వ్యాపారంలో రెండుశాతం పన్ను చెల్లించాలని నిబంధన ఉన్నప్పటికీ వ్యాపారస్థులు పట్టించుకోవడం లేదని, అధికారులు కూడా తమకేంటి అన్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరికి తోడుగానే ప్రజాప్రతినిధులు అనుసరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాదిలో ప్రతి బట్టీలోనూ దాదాపు లక్ష వరకు ఇటుకలు తయారుచేసి బట్టీపెట్టి కాల్చి ఒక్కొక్కటీ రూ.4 నుంచి 6 రూ.ల చొప్పున మార్కెట్‌లో విక్రయిస్తారు. ఒక్కో యజమాని సీజన్‌లో అన్నీ ఖర్చులు పోనూ రూ.10 నుంచి 20 లక్షల వరకు సంపాదించడంతో లక్షల్లో లావాదేవీలు జరుగుతున్నా పంచాయతీకి పన్నులు చెల్లించడం లేదు. విక్రయ సమయంలో కొనుగోలుదారులకు రశీదు కూడా ఇవ్వకుండా వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాల్సిన రెండు శాతం,పంచాయతీ యాక్ట్ ప్రకారం గ్రామంలో జరిగే విక్రయాల్లో రెండు శాతం పంచాయతీలో జమచేయాల్సి ఉండగా వ్యాపారులు విస్మరిస్తున్నారు.

**-వాల్టాకు తూట్లు..**

భూపరిరక్షణ చట్టం 129/12లో పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి పనికిరాని భూముల్లో మాత్రమే ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించాలి. కానీ గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పంటలు పండే భూముల్లో ఇటుకలు తయారు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అధికారులకు మామూళ్లు చెల్లించి అడ్డదారిల్లో బట్టీలు చెలామణీ చేస్తున్నారు. నగరానికి కూతవేటు దూరంలోనే ఇంత జరుగుతున్నా పట్టించుకొనే అధికారులు లేరని పలువురు ఆరోపిస్తున్నారు.

**-యథేచ్ఛగా విద్యుత్ చౌర్యం.?**

మండలంలో పలు గ్రామాల్లో నిర్వహించే ఇటుకబట్టీల వ్యాపారానికి స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీ,విద్యుత్ శాఖ అధికారుల అండదండాలు పుష్కలంగా ఉంటాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ఇటుకబట్టీల వ్యాపారస్థులకు మూడు పువ్వులు..ఆరు కాయలు అన్నట్లుగా ఇటుక బట్టీల వ్యాపారం మండలంలో కొనసాగుతోందని స్థానికులు అంటున్నారు. చాలా చోట్ల ఇటుక బట్టీల్లో యథేచ్ఛగా విద్యుత్ చౌర్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటుక బట్టీల నిర్వాహకుల వద్ద పన్నులు వసూళ్ళు చేసి పంచాయతీల ఆదాయానికి సహకరించాలని,అదే విధంగా బట్టీల్లో బాలకార్మికులు పని చేయకుండా, ఎలాంటి అనుమతి లేకుండా విద్యుత్ వాడుకుంటున్న ఇటుక బట్టీల యజమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బంగారం, వెండి ధరలు మరింత పెరుగుతాయా?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సైన్యం వెనెజువెలా రాజధాని కారకాస్‌పై భారీ దాడులు చేసి, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బంధించిన సంఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి వంటి సేఫ్ హెవెన్ ఆస్తుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**బంగారం, వెండి ధరలపై ప్రభావం**

భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగినప్పుడు పెట్టుబడిదారులు బంగారం, వెండి వైపు మళ్లుతారు. ఈ దాడి కారణంగా అనిశ్చితి పెరిగి, సేఫ్ హెవెన్ డిమాండ్ పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. ప్రస్తుత ధరలు (జనవరి 4 నాటికి భారత మార్కెట్‌లో) 24 క్యారెట్ బంగారం 10 గ్రాములకు సుమారు రూ.1,35,800 నుంచి రూ.1,37,000 వరకు (వీజఃశ ఫ్యూచర్స్ ప్రకారం) ఉంది. అలాగే 22 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర సుమారు రూ.1,24,500. ఇక వెండి కిలోకు సుమారు రూ.2,40,000 నుంచి రూ.2,46,000 వరకు ఉంది.

**మరింత పెరిగే అవకాశం**

నిపుణుల అంచనా ప్రకారం.. ఈ ఉద్రిక్తతలు కొనసాగితే బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్‌కు 4,380 నుంచి 4,500 డాలర్లకు చేరవచ్చు. భారత్‌లో 10 గ్రాముల ధర రూ.1,40,000 స్థాయిని తాకే అవకాశం ఉంది. వెండి ధరలు మరింత గణనీయంగా పెరిగి, అంతర్జాతీయంగా ఔన్స్‌కు 75-78 డాలర్లకు చేరవచ్చని అంచనా. ఇది సప్లై చైన్ డిస్టర్బెన్స్ (వెనెజువెలా ప్రాంత షిప్పింగ్ రూట్లు ప్రభావితం) కారణంగా కూడా జరుగవచ్చు. అయితే, ఈ పెరుగుదల తాత్కాలికమే కావచ్చు. ఉద్రిక్తతలు తగ్గితే ధరలు స్థిరపడవచ్చు లేదా కొద్దిగా పడిపోవచ్చు. 2026లో మొత్తంగా బంగారం ధరలు ఔన్స్‌కు 5,000 డాలర్లకు చేరే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## బసంత్ నగర్ పంచాయతీ భవనం కోసం నిరసన



**పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామపంచాయతీకి నూతన భవనం నిర్మించాలని గ్రామంలో ఇటీవల సర్పంచిగా పోటీచేసి ఓడిపోయిన తువ్వా సతీష్, మహిళలు ఆదివారం ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనం మహిళా సంఘం భవనంలో కొనసాగుతుందన్నారు. మహిళా స్వశక్తి సంఘాలకు భవనాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గం ఉపయోగించడం మూలంగా మహిళలకి ప్రత్యేక భవనం లేకపోవడంతో మహిళా సమావేశాలన్నీ ఆరుబయట చెట్ల కింద నిర్వహించుకోవడం ఇబ్బందికరంగా మారిందని ఆందోళన చేపట్టారు. గతంలో బసంత్ నగర్ గ్రామపంచాయతీ ఉమ్మడి పాలకుర్తి గ్రామంలో కొనసాగింది. బసంత్ నగర్ గ్రామానికి స్థానికంగా కమ్యూనిటీ భవనం ఉన్నప్పటికీని, సదరు కమ్యూనిటీ భవనం స్థల వివాదంతో పంచాయతీకి పూర్తిస్థాయిలో భవనం లేకుండా పోయింది. అధికారులు వెంటనే స్పందించి బసంత్ నగర్ గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని కోరారు. ఆయనకు మద్దతుగా పలువురు మహిళలు గ్రామస్తులు అండగా నిలిచారు

## ఐతరాజుపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం




**సుల్తానాబాద్ :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ దికొండ భూమేష్ కుమార్ ను స్నేహితులు ఘనంగా సన్మానం చేశారు. పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం 1990-1991 సంవత్సరం 10వ తరగతి గర్రెపల్లిలో చదివిన పూర్వ విద్యార్థులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూమేష్ కుమార్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. భూమేష్ కుమార్ గతంలో వార్డు సభ్యుల నుంచి ఉపసర్పంచ్, ఎంపీటీసీగా అంచెలంచలిగా ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమం చేసి ప్రజల మొన్ననలు పొందాడాని కొనియాడారు. ప్రస్తుతం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ గా కొనసాగడం అభినందనీయం అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు. విజయలక్ష్మి ,భారతి, గీత, రాజ్యలక్ష్మి, అరుణ, సునీత, వెంకన్న పటేల్, శ్రీనివాస్, దేవరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్, రామ్మోహన్, ధర్మారెడ్డి, గౌతం, గంగయ్య, సంపత్ రెడ్డి, ఉషకార్ రెడ్డి, మధుసూదన్ రావు, హనుమంత రెడ్డి, ఆంజనేయులు, మహేష్, రవీందర్ లతోపాటు తదితరులు ఉన్నారు.

## కోతులను తరిమేందుకు..
## గ్రామపంచాయతీ కార్యవర్గం విచిత్ర వేషధారణ



**అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో కోతులను గ్రామం నుండి తరిమేందుకు గ్రామపంచాయతీ కార్యవర్గం వినూత్న ఆలోచన చేశారు. కోతులను గ్రామం నుంచి బయటకు పంపేందుకు గ్రామ సర్పంచ్ జూపాక మమత ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ యువత విచిత్ర వేషదారణతో గ్రామంలో కోతులను బయటకు పంపే ప్రయత్నం చేపట్టారు. కోతుల బారి నుండి కపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కోతులు గ్రామంలోకి రాకుండా ప్రభుత్వం అధికారులు దృష్టి పెట్టి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. గ్రామాలలో కోతుల బెడతో బయటికి వచ్చే పరిస్థితులు లేవని, కోతులతో ప్రజలు రోజువారి పనులు చేసుకోలేక పోతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలపైన, వృద్ధుల పైన పడి దాడులు చేయడంతో ప్రజలు తీవ్రమైన భయాందోళనకు గురి అవుతున్నరన్నారు. గ్రామపంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో కోతులను తరిమేందుకు ప్రయత్నాలు చేపట్టమని తెలిపారు.


## అమెరికాకు వ్యతిరేకంగా
## గోదావరిఖనిలో నిరసన ప్రదర్శన

**కోల్‌సిటీ :** అమెరికా సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం నశించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, ఆయన భార్య సిలియా ఫ్లోరస్ లను అమెరికన్ సైన్యం అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అమెరికా నియంత పోకడలకు వ్యతిరేకంగా మిన్నటిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఐకృష్ణ, ఇ.నరేష్ మాట్లాడుతూ.. అమెరికా ఐక్య రాజ్యసమితి నియమాలను, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించిందన్నారు. వెనిజులా దేశంలో ఆయిల్ సంపద, నిక్షేపాలను కొల్లగొట్టడానికి తప్పుడు ఆరోపణలతో ఆ దేశంపై దాడి చేసిన అమెరికా అహంకారం పద్ధతి కాదన్నారు. ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులపై అమెరికా దాడిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, చిలుక శంకర్, రామకృష్ణ, రాజేశం, మల్లేశం, కొంరయ్య, ఐఎఫ్ టి యూ నాయకులు మొండయ్య, రాజేందర్, గుండ రాజయ్య, ప్రసాద్, ఎల్లయ్య, ధర్మేందర్, చంద్రయ్య, గడ్డి రాజు, అజయ్, కాంపెల్లి మల్లేశం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మెగా బ్లాస్ట్.. చిరంజీవి 'మన శంకరవర ప్రసాద్ గారు' ట్రైలర్ విడుదల

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి, స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'మన శంకరవర ప్రసాద్ గారు'. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్ర బృందం ఈరోజు తిరుపతిలో గ్రాండ్‌గా విడుదల చేసింది. ట్రైలర్ అంతటా అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, చిరంజీవి టైమింగ్ హైలైట్‌గా నిలిచాయి. చిరంజీవి తన వింటేజ్ కామెడీ అండ్ యాక్షన్ మేనరిజమ్స్‌తో అభిమానులను అలరించారు. ఈ సినిమాలో మరో విశేషం ఏమిటంటే, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ట్రైలర్ చివరిలో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశం థియేటర్లలో నవ్వుల పువ్వులు పూయించడం ఖాయమని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం అదిరిపోయింది.




## 'పుష్ప-2' రికార్డు దిశగా అడుగులు.. 800 కోట్ల క్లబ్‌లో 'ధురంధర్'!


బాలీవడ్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్' సృష్టించిన సునామీ ఇంకా ఆగడం లేదు. బాలీవుడ్ చరిత్రలో మరే ఇతర హిందీ సినిమాకు సాధ్యం కాని రీతిలో ఈ చిత్రం సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. విడుదలైన ఐదో వారంలో కూడా మంచి కలెక్షన్లు సాధిస్తున్న ఈ సినిమా తాజాగా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రూ. 800 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టింది. దీంతో భారతీయ సినీ పరిశ్రమలో ఒక హిందీ సినిమా రూ. 800 కోట్ల మైలురాయిని అందుకున్న చిత్రంగా ధురంధర్ రికార్డులకెక్కింది. అలాగే ప్రస్తుతం బాలీవుడ్ మార్కెట్‌లో 'పుష్ప 2' (హిందీ వెర్షన్) అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా మొదటి స్థానంలో ఉంది. ఇప్పుడు 'ధురంధర్' సాధిస్తున్న వసూళ్ల వేగాన్ని చూస్తుంటే అతి త్వరలోనే 'పుష్ప 2' లైఫ్ టైమ్ బిజినెస్ రికార్డును ధురంధర్ అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో హిందీ బెల్ట్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన నంబర్ వన్ చిత్రంగా అవతరించేందుకు 'ధురంధర్' కేవలం కొన్ని అడుగుల దూరంలోనే ఉంది.

# సత్య 'జెట్లీ' గ్లింప్స్ రిలీజ్.. ఈ సారి కామెడీ మామూలుగా ఉండదు!




'మత్తు వదలరా' సినిమాతో టాలీవుడ్‌లో ఒక కొత్త తరహా కామెడీని పరిచయం చేసిన కాంబో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కమెడియన్ సత్య హీరోగా యువ దర్శకుడు రితేష్ రానా రూపొందిస్తున్న సరికొత్త చిత్రం 'జెట్లీ'. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'మేడిపండు చూడ మేలిమై యుండును..' అనే వేమన పద్యంతో ఈ గ్లింప్స్ ప్రారంభం అయ్యింది. ఒక ఫ్లైట్ హైజాక్ నేపథ్యంలో సాగే ఈ కామెడీ సన్నివేశాలు గ్లింప్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా వెన్నెల కిషోర్, సత్య మధ్య వచ్చే సంభాషణలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తున్నాయి. "నువ్వు ఏ టైర్ హీరోవి?" అని వెన్నెల కిషోర్ వేసిన ప్రశ్నకు, సత్య తనదైన శైలిలో "నేను జనరల్ కంపార్ట్‌మెంట్ హీరోని" అంటూ సమాధానం ఇవ్వడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. సత్య, రియా సింఘా, వెన్నెల కిషోర్, అజయ్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే 60 శాతం షూటింగ్ పూర్తి చేసుకుందని నిర్మాత చెర్రీ తెలిపారు. 'మత్తు వదలరా' సిరీస్ తర్వాత వస్తున్న ఈ సినిమా, ప్రేక్షకులకు మరోసారి నాన్-స్టాప్ వినోదాన్ని పంచుతుందని దర్శకుడు రితేష్ రానా ధీమా వ్యక్తం చేశారు. ఇక వేసవి కానుకగా 'జెట్లీ' థియేటర్లలో సందడి చేయనుంది.

# బాలీవుడ్‌లోకి ఆది సాయికుమార్ 'శంబాల'.. హిందీ ట్రైలర్ రిలీజ్




టాలీవుడ్ యువ నటుడు ఆది సాయికుమార్ బాలీవుడ్ ఎంట్రీకి సర్వం సిద్ధమైంది. ఆయన కథానాయకుడిగా నటించిన భారీ బడ్జెట్ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్ 'శంబాల' హిందీ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఇప్పటికే ఈ చిత్రం తెలుగులో విడుదలై మంచి హిట్ అందుకోవడమే కాకుండా రూ.20 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే చిత్రాన్ని హిందీలో విడుదల చేయబోతున్నారు మేకర్స్. తెలుగు నటులు వరుసగా పాన్ ఇండియా సినిమాలతో ఉత్తరాది ప్రేక్షకులను పలకరిస్తున్న తరుణంలో ఆది కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇది 1980ల నాటి కథ. శంబాల అనే ఊర్లో ఓ ఉల్క పడుతుంది. ఆ ఉల్క పడిన నాటినుంచి ఆ ఊరిలో అన్నీ అపశకునాలు కనిపిస్తుంటాయి. దాంతో శాస్త్రాలను, దేవుళ్లనీ, దెయ్యాలనీ అమితంగా నమ్మే ఆ ఊరి జనం ఆ ఉల్కని 'బండ భూతం' అని పిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆ ఉల్కని స్టడీ చేసుందుకు సైంటిస్ట్ విక్రమ్(ఆది సాయికుమార్) ఆ ఊళ్లోకి అడుగుపెడతాడు. అతను సైన్స్‌ని మాత్రమే నమ్ముతాడు. ఊరిజనాల నమ్మకాలన్నీ మూఢ నమ్మకాలని అతని ఉద్దేశ్యం. ఆ ఉల్క పడిన నాటి నుంచి ఆ ఊరివాడైన రాములు(రవివర్మ) చిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. ఓ ఆవుకు పాలు పిండబోతే, పాలకు బదలు రక్తం కారుతుంటుంది. ఆ ఆవుని చంపితే కానీ ఈ ఊరికి పట్టిన అరిష్టం పోదని ఊరి జనాలు నిర్ణయించుకొని ఆ ఆవును చంపబోతుంటే విక్రమ్ అడ్డుకొని ఆ ఆవుని తనతోపాటు తీసుకెళ్తాడు. ఇక రాములు రోజురోజుకీ రాక్షసుడిలా మారుతుంటాడు. అడ్డొచ్చినవాళ్లందర్నీ చంపుకుంటూ పోతుంటాడు. ఓ దశలో విక్రమ్ మీదకు కూడా ఎగబడతాడు. తాడికి తెగబడతాడు. అసలు ఆ ఊళ్లో ఏం జరుగుతుంది? ఆ ఉల్క వెనుక ఉన్న కథేంటి? ఆ ఊళ్లో అలాంటి భయానకమైన సంఘటనలు జరగడానికి కారణమెవరు? సైన్స్‌ని మాత్రమే నమ్మే విక్రమ్ దేవుడ్ని మొక్కాడా? లేదా? ఈ ప్రశ్నలన్నిమటికీ సమాధానమే మిగతా కథ.



# పార్టీలకు పర్యాయపదంగా మారిన ఓర్రీ.. సెలబ్రిటీ సర్కిల్స్‌లో ఎందుకంత క్రేజ్?

ఓర్రీ అలియాస్ ఓర్హాన్ అవ్రతమణి పేరు ఇప్పుడు బాలీవుడ్ పార్టీ కల్చర్‌కు సరికొత్త గుర్తింపుగా మారిపోయింది. స్టార్స్, గ్లామర్ భామలు, యంగ్ హీరోలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ఓర్రీ తప్పకుండా ఉంటాడన్న మాట వినిపిస్తోంది. సెలబ్రిటీ పార్టీల్లో అతడి హాజరు అంటే ఫన్, హడావిడి, అన్‌ఎక్స్‌పెక్టెడ్ మూమెంట్స్ ఉంటాయనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో బలంగా ఉంది. ఓర్రీ కెరీర్ విషయానికి వస్తే.. రిలయన్స్ సంస్థలో జాబ్ చేస్తూనే, నైట్ పార్టీలతో మరో వైపు ఆదాయం సంపాదించడం అతడి ప్రత్యేకతగా చెప్పుకుంటారు. ఈవెంట్స్, ప్రైవేట్ పార్టీల్లో అతడి ప్రెజెన్స్‌కు భారీ డిమాండ్ ఉంది. ఒక్కో ఈవెంట్‌కు లక్షల రూపాయల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటాడన్న టాక్ చాలాకాలంగా నడుస్తోంది. ఉద్యోగం కంటే కూడా ఈవెంట్ల ద్వారానే ఎక్కువ సంపాదన ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. అసలు ఓర్రీకి ఇంత క్రేజ్ ఎందుకంటే.. అతడు ఉన్న చోట ఎప్పుడూ సరదా వాతావరణం ఉంటుంది. జనాలను ఆటపట్టించడం, సరదాగా టీజ్ చేయడం, కాస్త ఇరిటేట్ చేసినట్టే కనిపించినా చివరకు నవ్వులు పూయించడం అతడి స్టైల్. అందుకే పార్టీ క్రౌడ్స్ అతడిని తెగ ఇష్టపడతారనే మాట వినిపిస్తోంది. ఇటీవలి కాలంలో అతడి ఫ్యాషన్ సెన్స్ కూడా హాట్ టాపిక్‌గా మారింది. ఇక తాజాగా ఓ నైట్ పార్టీలో ఓర్రీ చేసిన పనికి అక్కడున్నవాళ్లంతా షాక్ అయినట్టు తెలుస్తోంది. సెల్ఫీల పేరుతో ఆడా, మగా తేడా లేకుండా అందరినీ హగ్ చేసుకుంటూ, కొందరికి స్వీట్ కిస్ ఇవ్వడంతో పార్టీలో చర్చనీయాంశంగా మారాడు. ఈ ఘటనలో తెలుగు నటుడు హర్షవర్ధన్ రాణే, నటి మౌని రాయ్ వంటి సెలబ్రిటీలు కూడా ఉన్నారట. కొందరికి ఇది ఫన్‌గా అనిపించగా, మరికొందరికి మాత్రం అనూహ్యంగా అనిపించిందని సమాచారం. ఇదిలా ఉండగా, ఓర్రీ త్వరలో నటుడిగా మారబోతున్నాడనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఇప్పట్లో అతడు పూర్తిగా ఇన్‌ఫ్లూయెన్సర్ కెరీర్‌పైనే ఫోకస్ పెట్టాడని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో నటనలోకి వస్తే హీరోగా కాకుండా, తనకు సెట్ అయ్యే క్యారెక్టర్ లేదా కామెడీ రోల్స్‌తో ఎంట్రీ ఇవ్వవచ్చని టాక్. మొత్తానికి, ఓర్రీ పేరు ఇప్పుడు సినిమాల కంటే పార్టీల్లోనే ఎక్కువగా వినిపిస్తోంది. సెలబ్రిటీ కల్చర్‌లో అతడు సృష్టిస్తున్న హడావిడి చూసి, రాబోయే రోజుల్లో అతడి క్రేజ్ ఇంకెంతవరకు వెళ్తుందో చూడాలని ఇండస్ట్రీ ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,